


# వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 167 గురువారం 15 - 10 - 2026 పేజిలు : 08 వెల : 4


## తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి
# భద్రత, లాభం, సత్వర అనుమతులు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదన్నారు
- హైటెక్స్‌లో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్



**వార్త వేకువ, హైదరాబాద్, అక్టోబర్ 14 :**
పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఓ భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రైజింగ్ పాలసీతో అనుకూలమైన విధానాలను అనుసరిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్?లో సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జనాభా శాతాన్ని మించి తెలంగాణ రాష్ట్రం జీడీపీకి తన వాటా అందిస్తోందిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదని మంచి పాలసీతో ఎవరు వచ్చినా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ఏ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడ్డా అందులో మహిళల భాగస్వామ్యం ఉన్న దేశమే అత్యధికంగా ఆర్థికంగా ఎదిగిన దేశమని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే రాష్ట్రంలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, రాయితీలు, ప్రోత్సాహకాలతో సమగ్ర విధానం రూపొందించిందన్నారు. తెలంగాణను మూడు ఎకనామిక్ జోన్లుగా అర్బన్, పెరి-అర్బన్, రూరల్ విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. సర్వీస్?, తయారీ, వ్యవసాయ రంగాలకు సమప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ జనాభాలో - మిగతా 2 లో

## పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యం



- పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు
- ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**వార్త వేకువ, హైదరాబాద్, అక్టోబర్ 14 :**
తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో - మిగతా 2 లో



## సర్ పై సుప్రీంకోర్టులో
# ఒవైసీ పిటిషన్

- ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టుకు వెళ్లిన అసదుద్దీన్ ఒవైసీ
- నిబంధనలు పాటించకుండా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపణ
- ఈ ప్రక్రియపై స్టే విధించాలని కోర్టుకు విజ్ఞప్తి

**వార్త వేకువ, హైదరాబాద్, అక్టోబర్ 14 :**
ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను - మిగతా 2 లో

# 'బ్లూ డ్రమ్' హత్య కేసులో సంచలన తీర్పు

- నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో భార్య ముస్కాన్ రస్తోగి, సాహిల్ శుక్లాకు కోర్టు మరణశిక్ష విధించింది
- ఈ ఇద్దరు క్షమించరాని నేరం చేశారని జిల్లా న్యాయమూర్తి అరవింద్ కుమార్ మిశ్రా తీర్పులో స్పష్టం చేశారు
- మృతదేహాన్ని సిమెంట్ నింపిన డ్రమ్‌లో దాచిన నిందితులు
- 22 మంది సాక్షుల వాంగ్మూలాల పరిశీలన
- ఫోన్ రికార్డులు, ఇతర ఆధారాలతో కేసు నిరూపణ



**వార్త వేకువ,ఢిల్లీ, అక్టోబర్ 14 :**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'బ్లూ డ్రమ్' హత్య కేసులో మేరఠ్ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. భర్తను అత్యంత దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా చేసి నీలిరంగు డ్రమ్‌లో పెట్టి సిమెంట్‌తో పూడ్చిపెట్టిన భార్య ముస్కాన్ రస్తోగీ, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాలకు మేరఠ్ జిల్లా కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. ఈ ఇద్దరు క్షమించరాని నేరం చేశారని జిల్లా న్యాయమూర్తి అరవింద్ కుమార్ మిశ్రా తీర్పులో స్పష్టం చేశారు. ఈ హత్య కేసులో సెప్టెంబరు 30న కోర్టు నిందితులిద్దరినీ దోషులుగా తేల్చింది. బుధవారం తుది విచారణ నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా జైలు నుంచి ముస్కాన్, సాహిల్‌లను వర్చువల్ విధానంలో న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు. వాదనలు పూర్తయిన అనంతరం న్యాయమూర్తి తీర్పును వెలువరిస్తూ నిందితులిద్దరికీ ఉరిశిక్ష ఖరారు చేశారు. అలాగే పలు సెక్షన్ల కింద రూ.20,000 జరిమానా కూడా విధించింది. సుమారు - మిగతా 2 లో



## భారత్‌పై ఐఎస్ఐ
# 'డిజిటల్ జిహాద్'

- నిరసనలే లక్ష్యంగా 5వేల ఫేక్ అకౌంట్లతో కుట్ర!
- గత రెండు వారాల్లోనే 5వేలకు పైగా ఫేక్ సోషల్ మీడియా ఖాతాల సృష్టి
- 'సర్' నిరసనలను ఆసరాగా చేసుకుని హింసను ప్రేరేపించేందుకు కుట్ర
- కొత్త పంథాలో ఐఎస్ఐ.. చిన్న పట్టణాల నుంచి ఫేక్ న్యూస్ వ్యాప్తి
- కొందరు భారతీయులకు డబ్బులిచ్చి దేశ వ్యతిరేక ప్రచారం

**వార్త వేకువ,ఢిల్లీ, అక్టోబర్ 14 :**
భారత్‌పై పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ 'డిజిటల్ జిహాద్'ను తీవ్రతరం చేసింది. దేశంలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిరసనలను ఆసరాగా చేసుకుని, హింసను ప్రేరేపించేందుకు భారీ కుట్రకు తెరలేపింది. గత రెండు వారాల్లోనే సుమారు 5,000కు పైగా నకిలీ సోషల్ - మిగతా 2 లో

## దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న బృహత్తర భారత్
- ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు

**వార్త వేకువ,ఢిల్లీ, అక్టోబర్ 14 :**
భారతదేశ సంగీతం, నృత్యం, సినిమాలు, వంటకాలు దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా - మిగతా 2 లో



## కూటమి పాలనలో కొలువుల జాతర ఇచ్చిన మాటకు కట్టుబడ్డాం

- కూటమి ప్రభుత్వంలో కొలువుల జాతర నడుస్తోందన్న టీడీపీ నేత వర్మ
- 150 రోజుల్లోనే 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ పూర్తి చేశామని వెల్లడి
- గెస్ట్ లెక్చరర్లు, పోలీస్ ట్రైనీల పారితోషికాలు, స్టైపెండ్లు భారీగా పెంపు

**వార్త వేకువ,అమరావతి, అక్టోబర్ 14 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొలువుల జాతర కొనసాగుతోందని, ఇచ్చిన - మిగతా 2 లో

## భారత్ ఎదుగుదలను మేమే పరిమితం చేసుకోలేం

- విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్
- భారత్‌ను మధ్యస్థ శక్తి అనే వర్ణనను తిరస్కరించిన విదేశాంగ మంత్రి జైశంకర్
- మేము మధ్యస్థ శక్తి కాదు, మధ్యలో ఉన్న శక్తి అని వ్యాఖ్య
- జనాభా, ఆర్థిక వ్యవస్థ పరంగా ఈ వర్ణన దేశాన్ని పరిమితం చేస్తుందని స్పష్టం
- ప్రపంచం ప్రస్తుతం ఆర్థిక ఆంక్షల వంటి 'చోక్ పాయింట్స్'తో నిండి ఉందని విశ్లేషణ



2 లో..

# మోగిన ఎన్నికల నగారా

- 28న కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగరపంచాయతీలకు పోలింగ్
- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఈమేరకు షెడ్యూల్ విడుదల చేశారు
- రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు
- తొలి దశ నవంబర్ 26న పోలింగ్ , మూడో దశ డిసెంబర్ 2న ఎన్నికలు
- మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 28న ఫలితాలు ఈ నెల 30న
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నవంబర్ 3న



**వార్త వేకువ,అమరావతి, అక్టోబర్ 14 :**
రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరం రానే వచ్చింది. స్థానిక సమరానికి సంబంధించిన పూర్తి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా విడుదల చేశారు. ఈ రోజు నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై, డిసెంబరు 2వ తేదీ వరకు సుదీర్ఘంగా కొనసాగనుంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ, మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు.
ఎన్నికల పూర్తి షెడ్యూల్ వివరాలు : పురపాలక (మున్సిపల్) ఎన్నికల షెడ్యూల్ : రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాల్టీలు, 10 నగర పంచాయతీలకు అక్టోబరు 28న పోలింగ్ నిర్వహించనున్నారు. - మిగతా 2 లో

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి
# కేసులో ఈడీ చర్యలు

- కోట్ల విలువైన ఆస్తులు జప్తు
- తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో ఈడీ చర్యలు చేపట్టింది
- రూ.129.85 కోట్ల విలువైన ఆస్తులు తాత్కాలికంగా జప్తు చేసింది
- తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో ఈడీ చర్యలు



**వార్త వేకువ,అమరావతి, అక్టోబర్ 14 :**
తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో ఈడీ చర్యలు చేపట్టింది. రూ.129.85 కోట్ల విలువైన ఆస్తులు తాత్కాలికంగా జప్తు చేసింది. బోలేబాబా, శ్రీవైష్ణవి డెయిరీ, సుకృతి ఫుడ్స్ ఆస్తులు జప్తు చేసింది. - మిగతా 2 లో

# సంపాదకీయం

## హిందూత్వ మూలం ఇజ్రాయెల్‌లో దొరకదు!



రాణి శివశంకర శర్మ వ్యాసం 'ఇజ్రాయెల్ చరిత్ర... హిందూత్వ మూలాలు!' (13.09.2026) వ్యాసంలో 'హిందూత్వ' మూలాలు ఆధునిక రాజకీయ పరిణామాల్లో ఉన్నాయన్న వాదనలో కొంత వాస్తవం ఉంది. సావర్కర్ 1923లో హిందూత్వాన్ని రాజకీయ--సాంస్కృతిక భావనగా నిర్వచించారు. జియోనిజం పట్ల ఆయనకు ఆసక్తి ఉంది. యూదుల పితృభూమి--పుణ్యభూమి భావనను తన రచనలో ప్రస్తావించిన ఆధారాలు కూడా ఉన్నాయి. కానీ అక్కడి నుంచి 'ఇజ్రాయెల్ చరిత్రే హిందూత్వ మూలం' అన్న వాదన దాకా వెళ్ళగలమా? ఒక భావజాలానికి మరో భావజాలంతో సారూప్యతలు ఉండటం వల్లనే ఒకటి మరొకదాని నుంచే పుట్టిందని నిరూపించలేం. ప్రభావం, పోలిక, సమాంతర పరిణామం--ఇవి వేర్వేరు. వీటిని ఒకటిగా కలపడమంటే చరిత్రను సరళీకరించడమే.వ్యాసకర్త బ్రిటిష్ పాలన, పాశ్చాత్య సామ్రాజ్యవాదం, ఇజ్రాయెల్ ఆవిర్భావాన్ని ఒకదాన్ని ఒకటి ప్రేరేపించిన పరిణామాలుగా వరుసలో పెట్టారు. కానీ ఇజ్రాయెల్ ఏర్పడటానికి జియోనిజం, యూరప్‌లోని యూదు వ్యతిరేకత, నాజీ హింస, హోలోకాస్ట్, బ్రిటిష్ మాండేట్, రెండో ప్రపంచ యుద్ధానంతర రాజకీయాలు, ఐక్యరాజ్యసమితి విభజన ప్రణాళిక వంటి అనేక అంశాలు పనిచేశాయి. బ్రిటన్ పాత్రను చెప్పడం వరకు పర్లేదు, కానీ ఇజ్రాయెల్ ఆవిర్భావాన్ని కేవలం 'బ్రిటిష్--అమెరికన్ అండదండల ఫలితం'గా కుదించడం మిగిలిన కారణాలను మరుగు పరుస్తుంది.1947లో ఐక్యరాజ్యసమితి పాలస్తీనా విభజన ప్రణాళికకు భారత్ వ్యతిరేకంగా ఓటు వేసింది. ఐన్‌స్టీన్ 1947 జూన్ 13న నెహ్రూకు ఉత్తరం రాసి యూదు రాష్ట్రానికి మద్దతు కోరారు. నెహ్రూ జూలై 11న సమాధానమిచ్చారు. ఇవి వాస్తవాలు. కానీ ఆ చరిత్రను ఉపయోగించి తరువాతి హిందూత్వ రాజకీయాలకు నేరుగా ఒకే మూలాన్ని నిర్ధారించడం సాధ్యం కాదు.గాంధీ 1938 నవంబరు 26న 'హరిజన్'లో 'ది జ్యూస్' వ్యాసంలో యూదుల పట్ల సానుభూతి చూపుతూనే, పాలస్తీనాలో అరబ్బుల హక్కులను పక్కన పెట్టడాన్ని అంగీకరించలేదు. జర్మన్ యూదులకు సత్యాగ్రహాన్ని మార్గంగా సూచించారు. మార్టిన్ బూబర్ వంటి యూదు మేధావులు దీన్ని విమర్శించారు. కానీ దీన్నుంచి 'గాంధీ యూదుల చారిత్రక హక్కును నిరాకరించాడు' లేదా 'హిందూ--ముస్లిం ఐక్యత అనే స్వప్రయోజనం కోసమే జియోనిజాన్ని వ్యతిరేకించాడు' అని తేల్చడం అంత సులభం కాదు. ఆయన వైఖరిలో అహింస, వలసవాద వ్యతిరేకత, అరబ్బుల హక్కులపై అవగాహన కూడా ఉన్నాయి.అంబేద్కర్ విషయంలో వ్యాసకర్త చెప్పినది పూర్తిగా తప్పు కాదు. 1941లో 'జ్యూయిష్ అడ్వకేట్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంబేద్కర్ పాలస్తీనాలో యూదుల సమాజం గురించి సానుకూలంగా మాట్లాడారు. 'మోసెస్ అండ్ హిస్ సిగ్నిఫికెన్స్' అనే తన వ్యాసంలో యూదుల విముక్తి ప్రయాణాన్ని దళితుల విముక్తి ఆకాంక్షతో పోల్చారు. కాబట్టి యూదు జాతీయ విముక్తి పట్ల ఆయనకు సానుభూతి ఉంది. అయితే 1941లో ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ఏర్పడలేదు. అందువల్ల అంబేద్కర్ అభిప్రాయాన్ని 'ఇజ్రాయెల్ ఏర్పాటుకు మద్దతు'గా కాకుండా, అప్పటి యూదు జాతీయ ఉద్యమం పట్ల సానుకూలతగా చెప్పడం సరైనది.సావర్కర్ జియోనిజాన్ని ప్రశంసించారు, పితృభూమి--పుణ్యభూమి భావనను ప్రస్తావించారు, 1947లో యూదు దేశం ఏర్పాటును స్వాగతించారు.ఇవి ఆధారాలున్న వాస్తవాలే! కానీ వీటన్నిటినీ కలిపి 'హిందూత్వం పాశ్చాత్య నమూనాకు ప్రతిబింబం' అన్న నిర్ణయానికి వచ్చే వీలు లేదు.హిందూత్వానికి జియోనిజంతో సారూప్యతలు ఉన్నాయన్నది నిజమే. సావర్కర్‌పై జియోనిజం ప్రభావాన్ని సూచించే చారిత్రక ఆధారాలూ ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్ చరిత్రే హిందూత్వానికి మూలమా రాణి శివశంకర శర్మ వ్యాసం ఆ స్థాయి నిర్ధారణకు కావలసిన ఆధారాలు ఇవ్వలేదు.

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో ఈడీ చర్యలు

**మొదటిపేజీ తరువాయి -** అలాగే ప్రమోటర్లు విపిన్‌జైన్, కైలాశ్‌చంద్ర, కుటుంబసభ్యుల ఆస్తులపైనా చర్యలు చేపట్టింది. పీఎంఎల్‌ఏ కింద ఈడీ జోనల్ కార్యాలయం ఆస్తులు అటాచ్ చేసింది. రూ.234.5 కోట్ల కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. రసాయనాలు కలిపి కల్తీ నెయ్యి తయారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.టెండర్లలో పాల్గొన్న ఫ్రంట్ డెయిరీల ద్వారా కల్తీ నెయ్యి సరఫరా జరిగింది. కొనుగోళ్లు, అమ్మకాల్లో నకిలీ లావాదేవీలు చూపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బ్యాంకుల ద్వారా చెల్లించి, హవాలా మార్గంలో వెనక్కి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో 6 రాష్ట్రాల్లో 16 ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. గత సోదాల్లో రూ.2.7 కోట్లు, బ్యాంకు నిల్వలు సీజ్, ఫ్రీజ్ చేసింది. ఇప్పటికే విపిన్‌జైన్, కైలాశ్‌చంద్ర మంగ్లాను ఈడీ అరెస్టు చేసింది. సీజ్, ఫ్రీజ్, అటాచ్‌మెంట్ కలిపి మొత్తం రూ.132.55 కోట్లపై చర్యలు తీసుకుంది. కేసు విచారణపై ఈడీ జోనల్ కార్యాలయం మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## భారత్ ఎదుగుదలను మేమే పరిమితం చేసుకోలేం

**మొదటిపేజీ తరువాయి -** భారత్‌ను 'మధ్యస్థాయి శక్తి' అని పిలవడం సరికాదని, ఆ నిర్వచనంతో దేశాన్ని పరిమితం చేసినట్లు అవుతుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. తాము మధ్యస్థ శక్తి కాదని, 'మధ్యలో ఉన్న శక్తి' అని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.భారత్‌ను మధ్యస్థ శక్తిగా ఎందుకు అభివర్ణించకూడదు అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, "ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా, సుమారు నాలుగు ట్రిలియన్ డాలర్ల జీడీపీతో, భవిష్యత్తులో అపారమైన అభివృద్ధి అవకాశాలు ఉన్న దేశానికి 'మధ్యస్థాయి శక్తి' అనే వర్ణన సౌకర్యంగా ఉండదు. ఆ నిర్వచనంతో మనల్ని మనమే పరిమితం చేసుకున్నట్లు అవుతుంది" అని వివరించారు. ఇతరులకు సాధికారత కల్పించే దేశాలనే మధ్యస్థ శక్తులుగా ప్రధాని మోదీ అభివర్ణించారని, కానీ భారత్ విషయంలో ఈ నిర్వచనం సరిపోదని ఆయన తెలిపారు.ప్రస్తుత ప్రపంచం కేవలం మధ్యస్థాయి శక్తులతోనే కాకుండా ఇతర దేశాలపై ఒత్తిడి తెచ్చే సాధనాలతో నిండి ఉందని జైశంకర్ విశ్లేషించారు. "ఆర్థిక ఆంక్షలు, ఫైనాన్స్ వంటి అంశాలను కూడా ఇప్పుడు అస్త్రాలుగా వాడుకుంటున్నారు. ఇది ప్రపంచాన్ని మరింత సంక్లిష్టంగా మారుస్తోంది" అని ఆయన అన్నారు.భవిష్యత్తులో పోటీ స్వరూపం మారనుందని జైశంకర్ అభిప్రాయపడ్డారు. ప్రతి దేశం తమ బలాలు, వనరులతో చర్చలకు వస్తుందని, పరస్పర అవసరాల ఆధారంగా ఒప్పందాలు ఉంటాయని అన్నారు. "చర్చల్లో ఎవరు ఎక్కడ కూర్చుంటారు, ఎవరు గట్టిగా మాట్లాడతారు అనే విషయాలు మారుతాయి. ఈ మార్పుల గురించి నిరాశావాద దృక్పథం అవసరం లేదు" అని ఆయన భవిష్యత్ ప్రపంచ తీరును అంచనా వేశారు.

## తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత, లాభం, సత్వర అనుమతులు

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్ర వాటా 2.5 శాతమే అయినా జీడీపీలో 5 శాతం తెలంగాణ నుంచే అందిస్తున్నామని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెట్టుబడులు, కచ్చితమైన ప్రణాళికలు, పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాల సాధన సాధ్యమని సీఎం పేర్కొన్నారు. వ్యక్తులుగా కంటే అందరూ ఒక కమ్యూనిటీగా ఏకమైతేనే యువతకు మరింత బలమని అభిప్రాయపడ్డారు."దేశ, విదేశాల నుంచి వస్తున్న పెట్టుబడుల ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తున్నాం. సత్య నాదెళ్ల లాంటి వారు గ్లోబల్ కంపెనీలకు సీఈవోలుగా అత్యున్నత సేవలు అందిస్తున్నారు. కానీ వారు ఆ సంస్థలకు యజమానులు కారు. బహుళజాతి కంపెనీలకు సేవలందించే స్థాయి నుంచి మన యువత సంస్థలను స్థాపించి యజమానులుగా ఎదగాలి. స్కైరూట్ తరహాలో మన రాష్ట్రం నుంచి మరిన్ని స్టార్టప్ కంపెనీలు పుట్టుకు రావాలి" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిమహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే కాకుండా ఆ సంస్థకు 1,000 బస్సులను అద్దెకు ఇచ్చే యజమానులుగా మహిళా సంఘాలు ఎదిగాయన్నారు. కార్పొరేట్ దిగ్గజాలకు ధీటుగా మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి, జెన్‌కోకు సరఫరా చేస్తున్నారన్నారు. ప్రతి జిల్లాలోనూ మహిళా సంఘాలకు భూములు కేటాయించి, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించామన్నారు.

## సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్

**మొదటిపేజీ తరువాయి -** ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి సరైన ప్రక్రియ పాటించకుండా పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో తీవ్ర ఆరోపణలు చేశారు.ఒవైసీ తరఫున న్యాయవాది నిజాముద్దీన్ పాషా వాదనలు వినిపించారు. ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి తమ పిటిషన్‌ను కూడా గురువారం విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఈ అభ్యర్థనను పరిశీలిస్తామని, సంబంధిత కేసులతో కలిపి విచారణ జాబితాలో చేర్చే అంశాన్ని చూస్తామని సీజేఐ తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తక్షణమే స్టే విధించాలని ఒవైసీ తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ఫారం-6 దరఖాస్తులకు సంబంధించి మ్యాపింగ్ వంటి నిబంధనలు ఓటర్లకు భారంగా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఇదే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒవైసీ పిటిషన్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు రేపు విచారించనుంది.

# మోగిన ఎన్నికల నగారా



నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 18
నామినేషన్ల పరిశీలన: అక్టోబరు 19
నామినేషన్ల ఉపసంహరణ: అక్టోబరు 21
పోలింగ్ తేదీ: అక్టోబరు 28
ఫలితాలు: అక్టోబరు 30

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ : పరిషత్ పోరుకు సంబంధించి ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబరు 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

ఎన్నికల నోటిఫికేషన్: అక్టోబరు 19
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 23
నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబరు 27
పోలింగ్ తేదీ: నవంబరు 3
ఫలితాల వెల్లడి: నవంబరు 5

వాశీఝశ్రీ దీశీఎఎ జుశ్రీవమ్‌ఱశీఅం 2026

మోగిన ఎన్నికల నగారా – 28న కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగరపంచాయతీలకు పోలింగ్ (జుఎ దీష్టుతీఫ్)

మూడు విడతల్లో పంచాయతీల సమరం : గ్రామ పంచాయతీలకు 3 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 26, 29, డిసెంబరు 2వ తేదీల్లో పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.

మొదటి విడత :
నోటిఫికేషన్: నవంబరు 13
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 17
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 21
పోలింగ్ తేదీ: నవంబరు 26

రెండో విడత :
నోటిఫికేషన్: నవంబరు 18
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 20
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 24
పోలింగ్ తేదీ: నవంబరు 29

మూడవ విడత :
నోటిఫికేషన్: నవంబరు 19
నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 23
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 27
పోలింగ్ తేదీ: డిసెంబరు 2

మొత్తంగా బుధవారం నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఉండనుంది. షెడ్యూల్ విడుదల కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై కసరత్తులు చేస్తున్నాయి.

## దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

**మొదటిపేజీ తరువాయి -** ఉన్న సమాజాలతో అనుసంధానిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వీటి వల్ల దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోందని కొనియాడారు. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు 'జ్ఞాన్ భారతం' కార్యక్రమం ద్వారా భారత పురాతన తాళపత్రాల వారసత్వాన్ని కూడా ప్రభుత్వం పరిరక్షిస్తోందని ఆయన తెలిపారు. అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ ప్రధాన మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా పాల్గొన్నారు. విదేశాల నుంచి పురాతన కళాఖండాలను తిరిగి భారత్?కు తీసుకువచ్చే ప్రయత్నాలు కొత్త ఊపును అందుకున్నాయని తెలిపారు. అదే సమయంలో భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోందని మోదీ చెప్పారు.భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సరిహద్దులకు అతీతంగా విస్తరించిన దాని నాగరికతా వారసత్వం అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ఈ సదస్సును కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని 'ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్' నిర్వహిస్తోంది. ప్రపంచంతో భారతదేశానికి ఉన్న చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. దీనికి వివిధ దేశాల ప్రతినిధులు, రాయబారులు, పండితులు హాజరవుతున్నారు. అలాగే, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో అప్పటి కలకత్తాలో 1926 అక్టోబర్ 14న భారతీయ పండితుల బృందం స్థాపించిన 'గ్రేటర్ ఇండియా సొసైటీ' (బృహత్తర భారత్ పరిషత్) శతజయంతి ఉత్సవాలకు కూడా ఇది వేదికైందని పేర్కొంది.



## భారత్‌పై ఐఎస్‌ఐ 'డిజిటల్ జిహాద్'

**మొదటిపేజీ తరువాయి -** మీడియా ఖాతాలను సృష్టించి, భారత భద్రతా బలగాలు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విష ప్రచారాన్ని ఉధృతం చేసినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి.ఈ ఫేక్ ఖాతాల ప్రధాన లక్ష్యం నిరసనల్లో పాల్గొంటున్న యువతను రెచ్చగొట్టడమేనని 'ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఐబీ) అధికారి ఒకరు తెలిపారు. పోలీసుల లాఠీఛార్జ్, కాల్పులు, భాష్పవాయువు ప్రయోగం వంటి అబద్ధాలతో కూడిన పోస్టులను సృష్టించి సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారు. దీని ద్వారా యువతను హింస వైపు మళ్లించి, దేశవ్యాప్తంగా అశాంతిని సృష్టించాలన్నది ఐఎస్ఐ వ్యూహంగా కనిపిస్తోందని ఆయన వివరించారు.ఈసారి ఐఎస్ఐ తన కార్యకలాపాల శైలిని మార్చిందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. గతంలో రావల్పిండి, ఇస్లామాబాద్ వంటి ప్రధాన కేంద్రాల నుంచి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసేవారు. దీంతో వారిని గుర్తించడం సులభమయ్యేది. కానీ, ఇప్పుడు భింబర్, రావల్‌కోట్, సియాల్‌కోట్, పెషావర్ వంటి అనేక చిన్న పట్టణాలకు తమ కార్యకలాపాలను విస్తరించారు. స్థానికులను నియమించుకుని వారి ద్వారా సోషల్ మీడియా ఖాతాలు తెరిపించి, తాము అందించిన సమాచారాన్ని పోస్ట్ చేయిస్తున్నారు. ఈ పోస్టుల వ్యాప్తిని పెంచేందుకు విదేశాల్లోని యూజర్లను కూడా ట్యాగ్ చేయాలని సూచిస్తున్నారు.ఈ ఫేక్ న్యూస్ ఎంత ప్రమాదకరంగా ఉందంటే, ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తప్పుడు ప్రచారం చేశారు. ఢిల్లీలో పోలీసుల కాల్పుల్లో రాహుల్ గాయపడినట్లు కొన్ని ఖాతాల్లో పోస్ట్ చేశారు. ఈ వార్తతో కాంగ్రెస్ మద్దతుదారులను రెచ్చగొట్టి, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఆందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించారు.అంతేకాకుండా, 'ఆపరేషన్ గ్రౌండ్ వైర్' పేరుతో కొందరు భారతీయులకు డబ్బులు చెల్లించి, వారి ద్వారానే భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కంటెంట్ సృష్టింపజేస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు గుర్తించాయి. భారత ఫ్యాక్ట్-చెక్ సంస్థలు ఈ వార్తలను నకిలీవని తేల్చేలోపే, జరగాల్సిన నష్టం జరిగిపోతోందని, ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేయడంలో ఐఎస్ఐ విజయవంతమవుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఐబీ, రాష్ట్ర పోలీసులు నిరంతరం ఇలాంటి ఖాతాలను పర్యవేక్షిస్తున్నప్పటికీ, వేల సంఖ్యలో ఉన్న ఈ ఖాతాలను అరికట్టడం పెద్ద సవాలుగా మారింది.

# 'బ్లూ డ్రమ్' హత్య కేసులో సంచలన తీర్పు

**మొదటిపేజీ తరువాయి -**

ఏడాదిన్నర పాటు జరిగిన సుదీర్ఘ విచారణలో ప్రాసిక్యూషన్ పలు కీలక వివరాలను సేకరించింది. మొత్తం 126 విచారణలు, సుమారు 22 మంది సాక్ష్యుల వాంగ్మూలాలను సేకరించింది. హత్య చేయడమే కాకుండా అందుకు సంబంధించిన సాక్ష్యాలను ధ్వంసం చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇద్దరూ చేసిన నేరం క్షమించరాదని పేర్కొంది. ఇలాంటి నేరాలు సమాజంలో తీవ్ర భయాన్ని సృష్టించే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది.న్యాయస్థానం నిర్ణయంపై సౌరభ్ కుటుంబంతో పాటు పలువురు ఆనందం వ్యక్తం చేశారు. కోర్టు తీసుకున్న నిర్ణయం దేశానికి, సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఓ న్యాయవాది పేర్కొన్నారు. కోర్టు తీర్పు పట్ల తాను సంతృప్తిగా ఉన్నానని పేర్కొన్నారు. మరోవైపు, కోర్టు తీర్పు పట్ల సౌరభ్ రాజ్‌పుత్ తల్లి రేణు దేవి హర్షం వ్యక్తం చేశారు. "కోర్టు తీర్పు పట్ల మాకు చాలా సంతోషంగా ఉంది. మా కుమారుడిని చంపిన వారికి మరణశిక్ష విధించడం మాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఈ కేసులో మాకు న్యాయం జరిగింది. న్యాయవాదులకు, సహోద్యోగు లకు, సిబ్బందికి మేం ఎంతో కృతజ్ఞులం. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటాం. కలిసి ఉండటానికి ఇష్టపడని జంటలు విడిపోవాలని కానీ ఇలా చంపి కడుపుకోతను మిగల్చకూడదు. ఇటువంటి దారుణానికి ఎవరు పాల్పడినా వారికి మరణ శిక్ష విధించాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేస్తున్నా" అని తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం, ఈ ఉదంతం ఉత్తర్‌ప్రదేశ్‌లో 2025 మార్చిలో జరిగింది. ఇంద్రనగర్‌లో సౌరభ్ రాజ్‌పుత్, ముస్కాన్ రస్తోగి ఇద్దరూ భార్యభర్తలు నివాసంముంటున్నారు. అయితే, సౌరభ్ స్నేహితుడైన సాహిల్ శుక్లాతో ముస్కాన్‌కు పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇది గమనించిన భర్త సౌరభ్, ముస్కాన్‌ను గట్టిగా మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు తీవ్ర స్థాయికి చేరాయి. అయితే, ఎలాగైనా భర్త అడ్డు తొలగించుకోవాలని ప్రియుడుతో కలిసి సౌరభ్‌ను చంపేయడానికి ప్లాన్ చేసింది ముస్కాన్.పథకం ప్రకారం, భోజనంలో నిద్ర మాత్రలు కలిపి, భర్త నిద్రలో జారుకున్నాక ప్రియుడితో కలిసి హత్య చేసింది. అనంతరం శవాన్ని 15 ముక్కలుగా కోసి ప్లాస్టిక్ డ్రమ్ములో వేసి సిమెంట్‌తో కప్పిపెట్టింది. ఆపై ప్రియుడితో కలిసి హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలికి పారిపోయింది. తనపై ఎవరికి అనుమానం రాకుండా భర్త ఫోన్ నుంచే సోషల్ మీడియాలో ఫొటోలు అప్లోడ్ చేస్తూ ఉండేది. అయితే, సౌరభ్ కనిపించకపోవడం, ఫోన్ చేయకపోవడంతో అతడి తల్లిదండ్రులకు అనుమానం కలిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సౌరభ్ భార్య ముస్కాన్‌తో పాటు ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా తామె ఆ హత్య చేసినట్లు వారిద్దరూ ఒప్పుకున్నారు.

## కూటమి పాలనలో కొలువుల జాతర ఇచ్చిన మాటకు కట్టుబడ్డాం

**మొదటిపేజీ తరువాయి -** మాటకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని టీడీపీ సీనియర్ నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. సీబీఎన్ అంటే డీఎస్సీ అని, డీఎస్సీ అంటేనే సీబీఎన్ అని, మాట ఇస్తే నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ మార్క్ పాలన అని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థ ప్రక్షాళన జరుగుతోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులు నరకం చూశారని వర్మ తీవ్రంగా విమర్శించారు. ఒక్క జాబ్ క్యాలెండర్ గానీ, డీఎస్సీ గానీ ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా భర్తీ చేసి నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల సేవలను పునరుద్ధరించామని, 90 మంది ఎస్టీ యువతకు కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు, 700 కోయ భారతి టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని వివరించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల పారితోషికాన్ని ఒక పీరియడ్‌కు రూ. 150 నుంచి రూ. 375కు పెంచామని, దీనివల్ల వారు నెలకు గరిష్టంగా రూ. 27,000 అందుకునే అవకాశం కలిగిందని వర్మ తెలిపారు. అలాగే, పోలీస్ కానిస్టేబుల్ ట్రైనీలకు నెలకు ఇచ్చే స్టైపెండ్‌ను రూ. 4,500 నుంచి రూ. 12,000కు పెంచి, 5,757 మంది యువతకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యువత సంక్షేమానికే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు.యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు దానికి మించి 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వర్మ ప్రశంసించారు. గత 26 నెలల్లోనే పారిశ్రామిక అనుకూల విధానాలతో గూగుల్, గ్రీన్‌కో వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సుమారు రూ. 29 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోనసీమ అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతానికి అనువైన పరిశ్రమలను నెలకొల్పుతున్నారని అన్నారు.యువత ఉపాధి కోసం లోకేశ్ విదేశీ పర్యటనలు చేస్తుంటే, ప్రతిపక్షాలు కనీస జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచి 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టే స్థాయికి తీసుకొచ్చామని వర్మ వివరించారు. ప్రజలు మరో 15 ఏళ్లు కూటమి పాలనే కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానం చూస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి అన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు.ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు మంత్రి వివరించారు."గజం రూ. 1 లక్ష నుంచి రూ.5




లక్షలు విలువ చేసే ప్రదేశాల్లో ఆ పేదవాడి కలలు నేరవేర్చాలని క్యూర్ ప్రాంతంలో మొదటి విడతలో లక్ష ఇళ్లు కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్లకు చాలా తేడా ఉంది. కాంగ్రెస్ దగ్గర ఇళ్లు ఇవ్వడానికి డబ్బులు ఎక్కడివి అని విమర్శించినా ప్రతి సోమవారం రోజు ఇల్లు కట్టుకున్న ప్రతివారికి డబ్బులు ఇస్తాం. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వమే ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తోంది. ప్లాట్ పేపర్లు బ్యాంక్‌లో పెట్టి రుణం తీసుకొనే అవకాశం కల్పిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరో సారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు.

## మారాయిగూడెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 14 (వార్త వేకువ)** :దుమ్ముగూడెం మండలంలోని, మారాయిగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం డాక్టర్ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గిరిజన ప్రజలకు రేషన్ కార్డులు అందజేయడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువవుతాయని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడంపై స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**చండీదేవి అవతారంలో దుర్గమ్మ దర్శనం**

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కుంకుమార్చన,లలితా సహస్రనామ పారాయణం**





**చౌటుప్పల్ అక్టోబర్ 14 (వార్త వేకువ)** : చౌటుప్పల్ పట్టణం భవానీ నగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు” చండీదేవి” అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు. కార్యక్రమాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్రనామ పారాయణం, అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలు నిర్వహించారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య,డా.ఉజ్జీని మంజుల ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ధర్మకర్తల మండలి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,వర్కాల రవి గౌడ్,ఆవుల యేసు యాదవ్,గుగులోతు అరుణ,పెద్ది స్వాతి కిషోర్ శర్మ,చింతల కరుణ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పోలోజు శ్రీలత,ముటుకులోజు నీరజ,వనం మమత,సురోజు శోభారాణి,జూకంటి రేవతి,నిమ్మల అండాలు,మామిడి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో చౌటుప్పల్ పట్టణంలోని ప్రతి మహిళా భక్తురాలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని కోరారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మహిళలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్**

**మొగుదాల పావని రమేష్ గౌడ్**





**చౌటుప్పల్, అక్టోబర్ 14 (వార్త వేకువ)** : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. లైన్స్ కుటుంబ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎంజేఎఫ్ లయన్ ఎండి అతహర్ పాషా,చార్టెడ్ ప్రెసిడెంట్ ఎంజేఎఫ్ లయన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా,సెక్రటరీ ఎంజేఎఫ్ లయన్ దాచేపల్లి రాజు,ట్రెజరర్ ఎంజేఎఫ్ లయన్ బత్తిని రఘు,ఫాస్ట్ ప్రెసిడెంట్ ఎంజేఎఫ్ లయన్ మొగుదాల రమేష్ గౌడ్,పాస్ట్ ప్రెసిడెంట్ ఎంజేఎఫ్ లయన్ కొసనం రామ్ రెడ్డి,ఎంజేఎఫ్ లయన్ చింతల ప్రభాకర్ రెడ్డి,ఎంజేఎఫ్ లయన్ వనం రాజు,ఎంజేఎఫ్ లయన్ పోలోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## చింతిర్యాల గ్రామంలో చేయూత పింఛన్

# దరఖాస్తు పత్రాలు పరిశీలించిన

**జిల్లా పంచాయతీ అధికారిని అనూష మండల ఎంపీడీవో ముత్యాలరావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 14 (వార్త వేకువ)** : అశ్వాపురం మండల పరిధిలోని,చింతిర్యాల, గ్రామంలోనీ, లబ్ధిదారులు, చేయూత పింఛన్ కొరకు పెట్టుకున్న దరఖాస్తులను వెరిఫికేషన్ చేయడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారిని (డిపిఓ) అనూష చింతిర్యాల,గ్రామపంచాయతీలో పర్యటించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల, పథకం అమలు అర్హులైన లబ్ధిదారులకు, పింఛన్ అందేలా పారదర్శకంగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని, అనూష, అధికారులను ఆదేశించారు. చింతిర్యాల, గ్రామ పంచాయతీలో చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో జిల్లా డిపిఓ అనూష, వారి ఇండ్ల వద్దనే పింఛన్ ధ్రువపత్రాలను పరిశీలించారు. ఆమెతో పాటు మండల ఎంపీడీవో ముత్యాలరావు,స్థానిక సర్పంచ్, ఏనిక ఉషారాణి పాల్గొన్నారు. వారి ధ్రువీకరణ పత్రాలను, అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వితంతువులు, దివ్యాంగులతో స్వయంగా, జిల్లా డిపిఓ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...?అర్హులైన నిరుపేదలకు పింఛన్లు అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.?క్షేత్రస్థాయి పరిశీలనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం పత్రాల పరిశీలన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్,ఏనిక ఉషారాణి, పంచాయతీ సెక్రెటరీ, మాజీ ఎంపీటీసీ ఏనిక రవిబాబు సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి ఏజేఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక

**పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఏజేఆర్ ఫౌండేషన్**



**వలిగొండ, అక్టోబర్ 14 (వార్త వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్‌పురం గ్రామానికి చెందిన బండారి పద్మ, మారయ్య దంపతుల కుమార్తె బండారి స్వాతి వివాహ వేడుక సందర్భంగా ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో వధువు కుటుంబ సభ్యులకు రూ.10,000 నగదును పెళ్లి కానుకగా అందించారు. ఆడపడుచు వివాహానికి తమ వంతు సహాయం అందించి, కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా అవసరంలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న ఏజేఆర్ ఫౌండేషన్ సేవలను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్‌లో పీఎంజే జ్యువెలర్స్ కొత్త స్టోర్ ప్రారంభం

**అట్టహాసంగా ప్రారంభమైన ఈ కొత్త స్టోర్‌తో హైదరాబాద్‌లో బ్రాండ్ మరింత బలపడింది. దీంతో కలిపి నాలుగు రాష్ట్రాల్లోని పీఎంజే రీటైల్ నెట్‌వర్క్ స్టోర్ల సంఖ్య 47కి చేరింది.**






**హైదరాబాద్, అక్టోబర్ 14 (వార్త వేకువ)** : అద్భుతమైన హస్తకళా నైపుణ్యానికి, కాలాతీత అందాలకు ప్రసిద్ధి చెందిన దక్షిణ భారతదేశ ప్రజలకు అత్యంత ఇష్టమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ అయిన పీఎంజే జ్యువెలర్స్, హైదరాబాద్‌లోని దిల్?సుఖ్‌నగర్, చైతన్యపురిలో కొత్త స్టోర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు ఇవాళ ప్రకటించింది. పీఎంజే జ్యువెలర్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ దీపక్, చైతన్యపురి స్టోర్ మేనేజర్ మధన్ కుమార్ మరియు పీఎంజే జ్యువెలర్స్ కస్టమర్ల సమక్షంలో ఈ స్టోర్ ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవంతో పీఎంజే జ్యువెలర్స్ తన రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. దీనితో భారతదేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఈ బ్రాండ్ స్టోర్ల సంఖ్య 47కి చేరింది. కొత్తగా డిజైన్ చేసిన ఈ స్టోర్, సాంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసి, కస్టమర్లకు ఒక అద్భుతమైన ఆభరణాల కొనుగోలు అనుభవాన్ని అందిస్తోంది. ఇక్కడ హ్యాండ్‌క్రాఫ్టెడ్ జ్యువెలరీ భారీ కలెక్షన్ అందుబాటులో ఉంది. ఇందులో టెంపుల్ జ్యువెలరీ, యాంటిక్ గోల్డ్ నెక్లెస్‌లు, వడ్డాణాలు, బ్రైడల్ జ్యువెలరీ సెట్లు, హాఫ్-చీర మరియు అకేషన్-వేర్ ఆభరణాలు, డైమండ్ జ్యువెలరీతో పాటు రంగురంగుల రత్నాలతో తయారు చేసిన అలంకరణలు ఉన్నాయి. అంతేకాకుండా, కుందన్, పోల్కి, జడవు స్టైల్స్‌తో పాటు రోజువారీ ధరించే తేలికపాటి నెక్లెస్‌లు, ఇయర్‌రింగ్స్ మరియు రింగుల విస్తృత శ్రేణిని కూడా కస్టమర్‌లు పరిశీలించవచ్చు. ఈ కొత్త స్టోర్ ప్రారంభం గురించి పీఎంజే జ్యువెలర్స్ సీఈఓ కిరణ్ షిండే మాట్లాడుతూ, “చైతన్యపురిలోని మా కొత్త స్టోర్‌తో నాలుగు రాష్ట్రాల్లో పీఎంజే జ్యువెలర్స్ స్టోర్ల సంఖ్య 47కి చేరింది. గత 60 ఏళ్లుగా కాలాతీత హస్తకళా నైపుణ్యం కోసం కస్టమర్‌లు మాపై నమ్మకం ఉంచుతున్నారు. ఆ వారసత్వాన్ని మరియు వ్యక్తిగత షాపింగ్ అనుభవాన్ని దిల్?సుఖ్‌నగర్ ప్రాంత కుటుంబాలకు మరింత దగ్గర చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది. మా కొత్త స్టోర్ సాంప్రదాయ కళను, ఆధునిక డిజైన్‌ను ఏకం చేస్తూ.. నాణ్యత, పారదర్శకత మరియు తరతరాలుగా కస్టమర్‌లు మా బ్రాండ్‌పై ఉంచిన నమ్మకానికి అద్దం పడుతోంది” అని తెలిపారు. ఈ సందర్భంగా పీఎంజే జ్యువెలర్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ శ్రీ దీపక్ మాట్లాడుతూ, “మా చైతన్యపురి స్టోర్ గ్రాండ్ లాంచ్‌ను ప్రకటించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ప్రతి క్షణం అందాన్ని ప్రతిబింబించే కాలాతీత ఆభరణాలను రూపొందించడానికే పీఎంజే జ్యువెలర్స్ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది. మా కొత్త స్టోర్ ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అసాధారణమైన హస్తకళా నైపుణ్యం, సమకాలీన డిజైన్‌లు మరియు తరతరాలుగా మా బ్రాండ్‌పై కస్టమర్లు ఉంచిన నమ్మకాన్ని ఇది ఒకచోట చేర్చుతుంది” అని తెలిపారు. చైతన్యపురి స్టోర్ మేనేజర్ శ్రీ మధన్ కుమార్ మాట్లాడుతూ, “మా తాజా క్రియేషన్స్‌ను కొత్త స్టోర్‌లో ఆవిష్కరిస్తున్న తరుణంలో, పీఎంజే జ్యువెలర్స్ ప్రత్యేకతను చాటే అద్భుతమైన డిజైన్‌లను పరిశీలించాల్సిందిగా మా కస్టమర్లను ఆహ్వానిస్తున్నాము. ప్రతి ఆభరణం వెనుక ఒక ప్రత్యేకమైన కథ ఉంటుంది. వివాహాలు, కుటుంబ వేడుకల నుంచి ప్రతి చిన్న మైలురాయి వరకు మా కస్టమర్ల ప్రత్యేక క్షణాల్లో భాగం కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది” అని పేర్కొన్నారు. చైతన్యపురిలో పిఎంజే జ్యువెలర్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కస్టమర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా ఉన్న ఈ బ్రాండ్ వారసత్వాన్ని, సాంప్రదాయ కళను కాపాడుతూ వస్తున్న నిబద్ధతను, కాలాతీత డిజైన్‌లను ఆధునిక సౌందర్యంతో తీర్చిదిద్దే ప్రతిభను వారు కొనియాడారు. నాణ్యత, నమ్మకం మరియు కస్టమర్లతో సార్థకమైన బంధాన్ని కొనసాగించడంలో పీఎంజే జ్యువెలర్స్ చూపుతున్న అంకితభావాన్ని ఈ కొత్త స్టోర్ ప్రతిబింబిస్తోందని వారు పేర్కొన్నారు. 60 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పీఎంజే జ్యువెలర్స్, అత్యుత్తమ లగ్జరీ ఫైన్ జ్యువెలరీ బ్రాండ్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. శాశ్వతమైన నాణ్యత, వ్యక్తిగత సేవలు మరియు ప్రత్యేకమైన ఆభరణాలు కోరుకునే కస్టమర్లకు నిపుణుల మార్గదర్శకత్వం అందించడంలో ఇది ప్రసిద్ధి చెందింది. ఈ బ్రాండ్ విస్తృత శ్రేణితో కూడిన డైమండ్ వెడ్డింగ్ జ్యువెలరీని అందిస్తోంది. తరతరాలుగా కుటుంబాల్లో ప్రత్యేక జ్ఞాపకాలుగా నిలిచిపోయేలా ప్రతి ఆభరణాన్ని ఎంతో సూక్ష్మంగా రూపొందిస్తారు. నాణ్యత మరియు కస్టమర్ల నమ్మకానికి కట్టుబడి ఉన్న పీఎంజే జ్యువెలర్స్, తమ స్టోర్లలో డైమండ్ టెస్టింగ్ మెషీన్లను (ఐవీం) ఏర్పాటు చేయడం ద్వారా పారదర్శకతను మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల కస్టమర్లు డైమండ్ ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు సరైన అవగాహనతో స్పష్టమైన నిర్ణయం తీసుకోవచ్చు. ప్రతి ఆభరణం అనుభవజ్ఞులైన కారిగర్ల (చేతివృత్తి నిపుణుల) నైపుణ్యాన్ని, అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఇందులో సున్నితమైన హస్తకళా నైపుణ్యం, విశిష్టమైన డిజైన్ శైలి కలిసి ఉంటాయి. నాణ్యత, విలువ, హస్తకళా నైపుణ్యానికి సంబంధించి పీఎంజే భరోసా ప్రతి క్రియేషన్‌లోనూ కనిపిస్తుంది. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే మారుతున్న కస్టమర్ల అభిరుచులకు తగినట్లుగా ఆభరణాలను రూపొందించాలన్న బ్రాండ్ నిబద్ధతను ఇది మరింత బలపరుస్తోంది. చైతన్యపురిలో ప్రారంభమైన ఈ కొత్త స్టోర్ పీఎంజే జ్యువెలర్స్ ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. దీనిద్వారా ఈ బ్రాండ్‌కు చెందిన ప్రసిద్ధ కలెక్షన్లు, పర్సనలైజ్డ్ షాపింగ్ అనుభూతి దిల్?సుఖ్‌నగర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల కస్టమర్లకు మరింత చేరువయ్యాయి.

## చట్టసభల్లో భాగస్వామ్యం కల్పించండి సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు

**కొణిజర్ల మండల బీసీ హక్కుల సాధన**

**సమితి అధ్యక్షులు కంపసాటి వెంకన్న.**

**ప్రధాన కార్యదర్శిగా మనిగ కోటేశ్వరరావు.**







**కొనిజర్ల అక్టోబర్ 14 (వార్త వేకువ)** : జాతీయ రాష్ట్ర చట్టసభల్లో వెనుకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి కొనిజర్ల మండల మహాసభ తీర్మానించింది. బుధవారం కొనిజర్ల మండల కేంద్రంలోని దొండపాటి వెంకయ్య భవన్లో బిసి హక్కుల సాధన సమితి కొనిజర్ల మండల ప్రథమ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్గా మనీగా కోటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా కంపసాటి వెంకన్న పిట్టల రాంబాబు పెద్దమల్ల ర త్తమయ్యా వ్యవహరించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరావు సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు సిపిఐ కొనిజర్ల మండల సమితి కార్యదర్శి గడల భాస్కరరావు పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో చట్టసభల్లో జనాభాలో సగభాగానికి పైగా ఉన్న వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాజకీయ పార్టీలు ముక్కుబడిగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాజకీయ పార్టీలు ఏకీభవంగా తీర్మానం చేసి రాష్ట్రంలోని చట్టసభలు స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడానికి చట్టబద్ధత ఉండేలా పార్లమెంటులో పకడ్బందీగా చట్టం చేయాలని కోరారు. కేంద్రంలోని రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ఊకదంపుడు ఉపన్యాసాలతో బీసీల పట్ల మొసల కన్నీరు కారుస్తున్నారని వీరు కపట నాటకాలకు ప్రజలు గమనిస్తున్నారని ఏదో ఒక రోజు బి సీల పట్ల వివక్షత చూపుతున్న పార్టీలకు బుద్ధి చెబుతారని తెలిపారు. వెనుకబడిన సామాజిక వర్గాల వారు కూడా ఆర్థికంగా విద్యాపరంగా స్వతంత్రులుగా ఎదగాలని అప్పుడే ఆ వర్గాల ప్రజలకు అన్ని స్థానాల్లో చోటు దొరుకుతుందని తెలిపారు. రాబోయే ఏ ఎన్నికల్లోనైనా బీసీలకు స్థానం కల్పించాలని ఉద్యమించాలని కోరారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు గానీ నిధులు మంజూరు చేయకుండా ఆ వర్గాలకు ఏం న్యాయం చేస్తున్నారని అన్నారు. శాస్త్రాలు చేసే స్థాయికి బీసీ వర్గాలు చేరుకున్నప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని లేనిచో సమాజంలో అంతరాలు బాగా పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పాపగంటి సుదర్శన్ యాస వెంకటేశ్వరావు అర్వన శ్రీనివాసరావు లేడిపోయిన గోపాలరావు సైదులు వెంకటేశ్వర్లు బసవయ్య వెలల శ్రీనివాసరావు వెంకటి తదితరులు పాల్గొన్నారు. బీసీ హక్కుల సాధన సమితి కొనిజర్ల మండల నూతన కమిటీని కూడా ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కంపసాటి వెంకన్న ప్రధాన కార్యదర్శి మణికంఠ కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు పిట్టల రాంబాబు పెద్దమల్ల రత్తమయ్య, తండు సోమయ్య బొడ్డుపల్లి కోటేశ్వరరావు సహాయ కార్యదర్శిగా బసవయ్య పెనుగొండ వెంకటేశ్వర్లు పరిటాల భద్రయ్య బండారు కిషన్ రావు లను ఎన్నుకున్నారు.

## గంజాయి విక్రయానికి యత్నం.. యువకుడి అరెస్ట్

**భువనగిరి పట్టణంలో 272 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**భువనగిరి, అక్టోబర్ 14 (వార్త వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఓ యువకుడిని పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 272 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణంలోని పహాడీనగర్‌కు చెందిన షేక్ జుబేర్ (26) వెల్డింగ్ పని చేస్తుంటాడు. అతనికి గంజాయి సేవించే అలవాటు ఉంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి తక్కువ ధరకు అధిక మొత్తంలో గంజాయిని తీసుకువచ్చి, భువనగిరిలో గంజాయి సేవించే వారికి అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశంతో పట్టణంలోని హనుమాన్‌వాడ వెంచర్‌లో గంజాయి ప్యాకెట్లతో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో భువనగిరి పట్టణ పోలీసులు అతడిని పట్టుకుని, అతని వద్ద ఉన్న 272 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద క్రైమ్ నంబర్ 383/2026తో కేసు నమోదు చేశారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి విక్రయాలు లేదా రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## మహిళల సోదరీమణులు అన్ని రంగాల్లో రాణించాలి

**కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 14 (వార్త వేకువ)** : పాత పాల్వంచ మెప్మా సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న - విమలాదేవి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రాణించి, అభివృద్ధి చెందాలని పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ఆకాంక్షించారు. పాత పాల్వంచ గడియకట్ట లో బుధవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), కరుణశ్రీ పేద ప్రాంత సమాఖ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ముఖ్యఅతిథిగాపాల్గొన్న కార్పొరేటర్ విమలాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు చేపడుతున్నదని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విమలాదేవిని మహిళా సమాఖ్య సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ బి. సరిత, ఆర్.పి. వై. అరుణ కుమారి, కరుణశ్రీ సమాఖ్య అధ్యక్షురాలు జి. ఆదిలక్ష్మి, కార్యదర్శి షేక్ షాహీన్, కోశాధికారి ఎస్. కనకరాణి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో నేడు స్మార్ట్ రేషన్ కార్డులు,

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ, అక్టోబర్ 14 (వార్త వేకువ)** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో అక్టోబర్ 15, గురువారం స్మార్ట్ రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వలిగొండ తహశీల్దార్ తెలిపారు. మండల కేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్స్‌లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పత్రికా విలేకరులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు హాజరుకావాలని తహశీల్దార్ కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రూ.80 వేల అప్పు వివాదం

## రవిచంద్ర హత్య కేసులో నిందితుడి మహమ్మద్ ఇమ్రాన్ అరెస్ట్



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 14 (వార్త వేకువ)** : కరకగూడెం మండల పరిధిలోని కలువల నాగారం గ్రామానికి చెందిన బాధావత్ రవిచంద్ర హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ను బుధవారం నాడు పోలీసులు అరెస్టు చేశారు. రూ.80 వేల అప్పు విషయంలో ఇద్దరి మధ్య తలెత్తిన వివాదమే హత్యకు కారణమని పోలీసులు వెల్లడించారు. ఈ నెల 11న రాత్రి రవిచంద్రను మోటార్‌సైకిల్‌పై గ్రామ శివారుకు తీసుకెళ్లిన ఇమ్రాన్.. బెల్టుతో గొంతు బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు.ఈ ఘటనపై మృతుడి తల్లి బాధావత్ విజయ అక్టోబర్ 12న పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు అక్టోబర్ 14న నిందితుడిని అతని ఇంటి వద్ద అరెస్టు చేసి మీడియా ముందు, డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలియపరిచారు.హత్యకు ఉపయోగించిన,మోటార్ సైకిల్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న

## మణిరత్నం చారికి పీజీఆర్ ఆర్థిక సాయం

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు**



**గుర్రంపోడు, అక్టోబర్ 14 (వార్త వేకువ)** : గుర్రంపోడు మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన మల్లోజు యాదయ్య చారి కుమారుడు మణిరత్నం చారి బ్రెయిన్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం చండూరు గ్రామంలో నివసిస్తున్న ఆయన అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పీజీఆర్ స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లోజు నాగార్జున, వెంకన్న, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లవరంలో నూతన సీసీ రోడ్డుకు భూమిపూజ

**గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం**



**నందికొట్కూరు అక్టోబర్ 14 (వార్త వేకువ)** : నందికొట్కూరు: నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దారం లక్ష్మీనారాయణ రెడ్డి హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో భాగంగా బొల్లవరం గ్రామం నుంచి వడ్డేమాన్ రహదారి మీదుగా శ్మశానం వరకు . శేషారెడ్డి ఇంటి నుండి రేగడిదేరూ రస్తా శేషారెడ్డి ఇంటి నుండి వరకు చాకలి వీరస్వామి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగించి, శ్మశానానికి వెళ్లే మార్గాన్ని సౌకర్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరం సుందర్ రెడ్డి, ఎస్. శాలిమియా, రామచంద్రయ్య రామిరెడ్డి, సుదర్శనం రెడ్డి, దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరగట్టు బన్ని ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**భక్తుల భద్రతకు ప్రాధాన్యత**

**30 పడకల వైద్య సదుపాయం,8 అంబులెన్సులతో**

**అత్యవసర సేవలు నిర్వహణ**

**సీసీ కెమెరాలు పర్యవేక్షణలో బన్నీ ఉత్సవాల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు :** హోళగుంద మండలం దేవరగట్టు గ్రామంలో నిర్వహించనున్న బన్ని ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సుమారు 3 లక్షల నుంచి 5 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రత, వైద్య సేవలు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.బుధవారం దేవరగట్టు ఆలయ ప్రాంగణం లో సమీప గ్రామస్థులు, ఆలయ పెద్దలు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... బన్ని ఉత్సవాల నిర్వహణలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గతంలో ఉన్న 20 పడకల వైద్య సదుపాయాన్ని 30 పడకలకు పెంచాలని, అంబులెన్సుల సంఖ్యను రెండింటి నుంచి ఎనిమిదికి పెంచి నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, పరికరాలతో పాటు రెండు అగ్నిమాపక యంత్రాలు, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఇరుకైన మార్గాల్లోకి సైతం అత్యవసర వాహనాలు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు తాగునీటి కొరత లేకుండా నీటి సరఫరా సామర్థ్యాన్ని ఆరు లక్షల లీటర్లకు మించి పెంచాలని, పార్కింగ్ ప్రాంతాల్లోనూ ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని అందించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు, ప్రధాన మార్గాల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు అత్యవసర సమయాల్లో జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్వహణ, చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారులపై గుంతలను తొలగించి మరమ్మతులు చేపట్టాలని, ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉత్సవ ప్రాంతంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన జాబితాను సిద్ధం చేసుకుని సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని తెలిపారు.

**బన్ని ఉత్సవాలకు వచ్చే భక్తులకు కలెక్టర్ సూచనలు**

ఉత్సవాలకు వచ్చే భక్తులు కర్రలు తీసుకుని రాకూడదు.మద్యం సేవించడం కానీ మద్యం తీసుకొని రావడం చేయరాదు. ఒకరిపై ఒకరు ద్వేషం తో దాడులకు పాల్పడ రాదు. ప్రశాంత వాతావరణంలో బన్ని ఉత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. 110 వీడియో కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, హింసాత్మక ఘటనలకు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కేసుల నమోదు, అరెస్టులు సహా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ హెచ్చరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు తావివ్వకుండా గ్రామస్తులు , భక్తులు పోలీసులకు అధికారులకు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారుజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ....బన్ని ఉత్సవాలను సంప్రదాయాలకు అనుగుణంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, గ్రామస్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాలు, నెట్‌వర్క్ వ్యవస్థలను పటిష్ఠం చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లోనే వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఆదోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, ముఖ్యంగా స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అంబులెన్సులు తిరిగి ఉత్సవ ప్రాంతానికి చేరుకుని సేవలందించడంలో ఆలస్యం జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా పాత కక్షలు, వ్యక్తిగత వివాదాలు, గ్రామాల మధ్య విభేదాలకు తావివ్వరాదని ఎస్పీ స్పష్టం చేశారు. హింసాత్మక ఘటనలకు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కేసుల నమోదు, అరెస్టులు సహా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించాలని, భద్రతా నియమాలు, జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని పోలీస్ లకు ఎస్. పి.సూచించారు.ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఉత్సవాలు ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. భక్తులందరూ సంయమనం పాటిస్తూ, సంప్రదాయాలను గౌరవించి, పోలీసులకు సహకరించి బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు మెట్ల మార్గం ద్వారా వెళ్లి శ్రీ మాళ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీవో అరుణ దేవి, ఆదోని అడిషనల్ ఎస్పీ జయ శర్మ, ఆదోని డి.ఎస్.పి వంషీదర్ గౌడ్ , ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , ఎస్ ఈ పి ఆర్ చంద్రా రెడ్డి , డిఎంహెచ్ఓ కామేశ్వర ప్రసాద్ , డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా , ఎక్సైజ్ డిసి శ్రీధర్ బాబు , ఎలక్ట్రికల్ డి ఈ సుబ్బన్న , దేవరగట్టు ఆలయ చైర్మన్ వీర నాగప్ప , ప్రధాన పూజారి గిరి మల్లేష్ , అగ్నిమాపక శాఖ , అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాక్ వుడ్ పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**కర్నూలు :** కర్నూలు నగరంలోని రాక్ వుడ్ హైస్కూలు లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాక్ వుడ్ స్కూల్ లో 2000-2005 సంవత్సరానికి చెందిన విద్యార్థులు నేడు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చదువుకున్న రోజులను తలుచుకోని ఆనందంగా గడిపారు. అప్పుడు విద్యా చెప్పిన ఉపాధ్యాయుల వల్ల ప్రస్తుతం అందరం మంచి స్థానంలో ఉన్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమం లో ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇరవై సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈకార్యక్రమంలో గోపాల్, మౌలాలీ, శ్రీను, అబ్దుల్లా, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

**ఈ నెల 21న నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**. కారులకు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశాలు**



**కర్నూలు :** దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఈ నెల 21న జరగనున్న నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం తుంగభద్ర నది వద్ద సంకల్‌బాగ్‌లోని దుర్గామాత ఘాట్‌ను ఆయన పరిశీలించారు.ఘాట్ వద్ద గుర్రపు డెక్క తొలగింపు, పారిశుద్ధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్న సిబ్బందిని కమిషనర్ అభినందించారు. మెటల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని, నిమజ్జనం కోసం రెండు క్రేన్లను సిద్ధంగా ఉంచడంతో పాటు అదనంగా మరో క్రేన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ దీపాలు, వేదిక, తాగునీటి సరఫరా వంటి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ధర్మపేట, నరసింహారెడ్డి నగర్, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. వెంకటరమణ కాలనీలో విశాల్ మార్ట్ వెనుక ఉన్న జీటీఎస్ స్టేషన్‌ను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహిద్దాంలి

**ఎన్నికల నిర్వహణ యంత్రాంగానికి ప్రత్యేక శిక్షణ**

**అశ్రద్ధ, అజాగ్రత్త ఏమాత్రం తగదని హితవు**

**అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా**

**ఓబులేసు సూచనలు**

**కర్నూలు :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల్లో అశ్రద్ధ, అజాగ్రత్తకు ఏమాత్రం తావివ్వకూడదని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. బుధవారం ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బందికి శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వార్డుల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మరమ్మతులు, రిజర్వేషన్లు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు తదితర ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో 68 వార్డులు ఉండగా, మొత్తం 4,79,861 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. వీరిలో 2,32,508 మంది పురుషులు, 2,47,295 మంది మహిళలు, 58 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి నాలుగు వార్డులకు ఒక రిటర్నింగ్ అధికారిని నియమించి, ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేయర్, కార్పొరేటర్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు కనీస వయస్సు 21 ఏళ్లు ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియను చిత్రీకరించేందుకు వీడియో గ్రాఫర్లను నియమిస్తున్నట్లు, ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు తమ లాగిన్‌ల ద్వారా సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ప్రతిరోజూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌లను పూర్తిగా చదివి, నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను ఓటర్లు ఒకే బ్యాలెట్ బాక్స్‌లో



వేయాల్సి ఉంటుందని వివరించారు. పోలింగ్ అనంతరం ప్రత్యేక బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను తరలించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తునట్లు పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూచించారు. మేయర్ అభ్యర్థి గరిష్ఠంగా రూ.25 లక్షలు, కార్పొరేటర్ అభ్యర్థి రూ.10 లక్షల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల నోడల్ అధికారి, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ హోం ఆఫ్ హోప్ అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి"



**కర్నూలు :** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మరియు జూఖవీ కమిటీ సభ్యులైన రాయపాటి శ్రీనివాసులు మరియు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారదలు కలసి బుధవారం నాడు కర్నూలు పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర గల హోం ఆఫ్ హోప్ అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో గల రికార్డులను పరిశీలించారు. అక్కడి పిల్లలకి అందిస్తున్న ఆహారాన్ని సౌకర్యాలను గురించి పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి ఏవైనా చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**పోస్టర్లు, బ్యానర్లు, వాల్ పెయింటింగ్‌లు పూర్తిగా నిషేధం**

**ఎన్నికల నియమావళి ఉల్లంఘనతో పాటు ది రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్ ప్రకారం చర్యలు**

**అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**



**కర్నూలు :** రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కర్నూలు నగరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.ఎన్నికలకు సంబంధించిన చట్టాలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నగరంలోని కూడళ్లు, డివైడర్లు, స్తంభాలు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, గోడలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, వాల్ పెయింటింగ్‌లు వేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల నియమావళితో పాటు డెఫేస్‌మెంట్స్ ఆఫ్ పబ్లిక్ ప్రాపర్టీ చట్టాల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ప్రచార బ్యానర్లు ఏర్పాటు చేయాలనుకుంటే ముందుగా నగరపాలక సంస్థ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన ప్రకటన సంస్థలు నగరపాలక సంస్థ అనుమతితో ఏర్పాటు చేసిన హోర్డింగులపైనే సంబంధిత అనుమతులు, నిబంధనలకు అనుగుణంగా ప్రకటనలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని చల్లా ఓబులేసు కోరారు.

# కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకుని రావడమే మన ఆశయం

**కర్నూలు మేయర్ స్థానాన్ని హస్తగతం చేసుకుంటాం**

**68 వార్డులకు కాంగ్రెస్ పార్టీ పోటీ**

**కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏఐసీసీ సభ్యులు**

**జే లక్ష్మీ నరసింహా యాదవ్**

**కర్నూలు :** కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకుని రావడమే మన ఆశయమని ఏఐసిసి సభ్యులు, నంద్యాల మాజీ డిసిసి అధ్యక్షులు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జె లక్ష్మీనరసింహ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఏఐసిసి సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం కర్నూల్ కార్పొరేషన్ పరిధిలోని 68 వార్డుల కాంగ్రెస్ నాయకులతో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా చేసిన కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏఐసీసీ సభ్యులు జె లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జగన్ పార్టీ కట్టడి చేయలేక పోయిందని, దళితులు, ముస్లింలు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అని కార్పొరేషన్ లో ఎక్కడ ఓటు ఉన్నా ఏ వార్డు నుంచైనా పోటీ చేసే అవకాశం ఉంటుందని ముఖ్యంగా పార్టీలో పని చేసే వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని త్వరలో అభ్యర్థుల జాబితా జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీకి పంపిస్తుందని, రాష్ట్ర కమిటీ అభ్యర్థులను ఎంపిక చేస్తుందని రాష్ట్ర కమిటీ నిర్ణయించిన తర్వాతనే బీఫారాలు అభ్యర్థులకు ఇవ్వబడునని కర్నూలు కార్పొరేషన్ నందు మేయర్ మరియు కార్పొరేటర్ అభ్యర్థులుగా నిలబడేందుకు చాలామంది కాంగ్రెస్ పార్టీ తరఫున ముందుకు వస్తున్నారని కానీ ముందు ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉంటుందని ఇప్పటికే చాలామంది అభ్యర్థులు ముందుకు వచ్చారని అందరం కష్టపడి కర్నూలు కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని హస్తగతం చేసుకుంటామని అందరం కలిసి పనిచేసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలని కర్నూలు కార్పొరేషన్ లో ప్రతి వార్డుకు అభ్యర్థులను పోటీకి దింపుతామని, గెలుపోటములు దైవాధీనం అని అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని లక్ష్మీ నరసింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు గారు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం, అనుబంధ సంఘాల చైర్మన్లు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఈ సూర్య ప్రకాష్ రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి



ఎం సుంకన్న, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాద్రి భాష, పిసిసి సభ్యులు కే బాలస్వామి, కర్నూల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అలీ ఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజాక్ వలి, కార్యదర్శి సయ్యద్ వాషీ బాషా, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, మాలిక్ భాష, జాన్ సదానందం, విజయ భాస్కర్, జోసెఫ్ నోయల్, జోసెఫ్ నోయల్, ఓబిసి నాయకురాలు భాగ్యలక్ష్మి, వార్డు ఇన్చార్జీలు షేక్ షబ్బీర్, జావీద్, హుస్సేన్, ఎం అహ్మద్ అలీ ఖాన్, హుస్సేన్, ఎల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# సీనియర్ ఉమెన్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కర్నూలు జిల్లా జట్టు కైవసం



**కర్నూలు :** గత మూడు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ ఉమెన్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో తుది పోరులో కర్నూలు జిల్లా జట్టు, అనంతపూర్ జిల్లా జట్టుపై రెండు గోల్స్ చేసి విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవారం స్థానిక రిడ్జ్ పాఠశాల క్రీడా మైదానం నందు జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ ఉమెన్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫుట్బాల్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని అన్న ఆకాంక్షతో అడుగులు వేస్తున్నామని ఆయన తెలియజేశారు. దాదాపుగా 19 జిల్లాలు సీనియర్ ఉమెన్ ఇంటర్ డిస్టిక్ట్ పోటీలలో పాల్గొనడం చాలా గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రిడ్జ్ పాఠశాల సీఈవో జి గోపీనాథ్ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరము కర్నూలు జిల్లా ఫుట్బాల్ అధ్యక్షుడు ముప్పా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళ ఫుట్బాల్ క్రీడాకారులను మరింత ముందుకు తీసుకుని వెళ్తామని కర్నూలు జిల్లా అందుకు కావలసిన ఉమెన్స్ క్రీడాకారులను ఖచ్చితముగా తయారు చేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇంతటి అద్భుతమైన పోటీలను నిర్వహించి మరియు సహాయ సహకారాలు అందించినటువంటి రిడ్జ్ పాఠశాల సీఈవో జి గోపీనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరము జి .గోపీనాథ్ మాట్లాడుతూ ఇలాంటి ఆహ్లాదకరమైన ఫుట్బాల్ క్రీడను మునుముందుకు తీసుకొని వెళ్తామని ఆయన తెలియజేశారు. ఇంతటి విజయానికి కారకమైనటువంటి కర్నూలు జిల్లా ఉమెన్స్ ఫుట్బాల్ శిక్షకుడు బ్రహ్మకుమార్ మరియు మేనేజర్ జగదీష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కార్యదర్శి వై శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ విజయ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ పాల్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

**పేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు :** కర్నూలు నగరంలో అర్హులైన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్సలు చేయించుకున్న పేద కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కర్నూలులోని ఆయన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. షేక్ అబ్దుల్లాకు రూ.69,595, మల్లెపోగు శ్యాంబాబుకు రూ.47,780, వెంకట మహేశ్‌కు రూ.32,786, షేక్ ఫాతిమాకు రూ.46,032, అర్ఫాత్ కు రూ.27,480, చిత్తమూరు రమాదేవికి రూ.15 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. మొత్తంగా రూ.17,23,673 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి టీజీ భరత్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఉచిత హెల్మెట్ల పంపిణీ



**ఆళ్లగడ్డ :** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఆళ్లగడ్డ మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తగ్గించవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ పసుల నరేంద్ర, మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి జిల్లాల స్పోక్ పర్సన్ మహబూబ్ బాషా, దూదేకుల కొట్లో బాబు, బావికడి గుర్రప్ప, సజ్జల నాగేంద్ర, హాసన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంతను సందర్శించిన మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మైలేరు సురేఖ

**ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్‌లో బుధవారం నిర్వహించిన పశువుల సంతను మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మైలేరు సురేఖ సందర్శించారు. సంతకు వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఆటో యూనియన్ డ్రైవర్లు మైలేరు సురేఖను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.



# నౌకా నిర్మాణ హబ్‌గా ఏపీ దుగరాజపట్నం, మచిలీపట్నంలో రూ.23 వేల కోట్ల పెట్టుబడులు

ఏపీని నౌకా నిర్మాణ హబ్‌గా మార్చేందుకు రూ.23 వేల కోట్ల పెట్టుబడులతో దుగరాజపట్నం, మచిలీపట్నంలో నౌకా నిర్మాణ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నౌకా నిర్మాణ (షిప్‌బిల్డింగ్) హబ్‌గా అవతరించబోతోంది. దుగరాజపట్నం, మచిలీపట్నం గేట్‌వే పోర్టుల్లో భారీ నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇందుకోసం ప్రముఖ సంస్థలు మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్), గోవా షిప్‌యార్డు లిమిటెడ్‌లు రూ.23 వేల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఆయా సంస్థలు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మరోవైపు కాకినాడ పోర్టులోనూ యూనిట్ ఏర్పాటు కోసం పలు సంస్థలతో ప్రభుత్వం ముమ్మరంగా సంప్రదింపులు జరుపుతోంది. ఈ మూడు పోర్టుల్లో కలిపి ఏకంగా 5,520 ఎకరాల్లో వివిధ నౌకా నిర్మాణ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ భారీ ప్రాజెక్టులు పూర్తయితే ఏటా 2.9 మిలియన్ గ్రాస్ టన్నుల (ఎంజీటీ) సామర్థ్యం రాష్ట్రానికి అందుబాటులోకి రానుంది. దుగరాజపట్నంలో నేషనల్ షిప్‌బిల్డింగ్‌తో పాటు ప్రత్యేక పోర్టు క్లస్టర్‌ను రూ.15 వేల కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేసేందుకు మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్) ముందుకొచ్చింది. కేంద్ర నౌకాయాన మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న షిప్‌బిల్డింగ్ డెవలప్‌మెంట్ స్కీం కింద ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు. విద్యుత్, నీటి సరఫరా, అంతర్గత రోడ్లు, డ్రైడాక్స్, భారీ గోదాముల ఏర్పాటుకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వమే సమకూర్చనుంది. ఈ ప్రాజెక్టు అమలు, పర్యవేక్షణ కోసం విశాఖ



పోర్టు అథారిటీ, ఏపీ మారిటైం బోర్డులు సమాన భాగస్వామ్యంతో ఓ ప్రత్యేక ప్రయోజన సంస్థను (ఎస్పీవీ) ఏర్పాటు చేశాయి. దీనికి 'నేషనల్ షిప్‌బిల్డింగ్, హెవీ ఇండస్ట్రీస్ పార్కు-ఏపీ' అని నామకరణం చేశారు.సుమారు 2,170 ఎకరాల్లో నౌకా నిర్మాణ కేంద్రంతో పాటు పారిశ్రామిక సదుపాయాలను ఇక్కడ ఎండీఎల్ అభివృద్ధి చేయనుంది. నౌకా నిర్మాణం, డ్రైడాక్స్, బ్రేక్ వాటర్స్, కార్గో హ్యాండ్లింగ్ పోర్టును అందుబాటులోకి తెస్తుంది. నౌకల తయారీ, మరమ్మతులకు కావాల్సిన స్టీల్ ప్లేట్లు, ఇంజిన్ విడిభాగాలు, పైపింగ్, ఎలక్ట్రికల్ పరికరాలు తయారుచేసే అనుబంధ యూనిట్ల కోసం మరో 1,350 ఎకరాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. కేప్ సైజ్ నౌకలు, భారీ కంటైనర్ నౌకలు, రక్షణ రంగ నౌకలు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చేలా 16-18 మీటర్ల లోతు ఉండేలా నావిగేషన్ ఛానల్ ఏర్పాటు చేస్తారు. దీంతో ఏటా 1.2 ఎంజీటీ సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది.మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ : చారిత్రక మచిలీపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల కోసం భారీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. సుమారు 1,000 ఎకరాల్లో దీనిని నెలకొల్పేందుకు గోవా షిప్‌యార్డు లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులో ఆ సంస్థ సుమారు రూ.8 వేల కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఇక్కడ కూడా భారీ నౌకల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 16-18 మీటర్ల లోతు ఉండేలా నావిగేషన్ ఛానల్, ప్రత్యేక బెర్త్‌లు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఏటా 0.5 ఎంజీటీ సామర్థ్యం అందుబాటులోకి రానుంది.కాకినాడ పోర్టుకు సహజసిద్ధ అనుకూలత : కాకినాడ గేట్‌వే పోర్టులోనూ నౌకా నిర్మాణ క్లస్టర్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 1,000 ఎకరాల్లో క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు అనువైన సంస్థ ఎంపిక కోసం కసరత్తు జరుగుతోంది. ఇక్కడ ఎంపికయ్యే సంస్థ నౌకా నిర్మాణంతో పాటు మెరైన్ మాన్యుఫ్యాక్చరింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుంది. నౌకల నిర్మాణంలో వాడే భారీ యంత్రాలు, ప్రొపెలర్లు, ఇంజిన్లు, పైపింగ్ తయారు చేసే యూనిట్లను ఆ సంస్థే నిర్వహించనుంది. కాకినాడ పోర్టుకు మరో ప్రత్యేకత కూడా ఉంది. భారీ నౌకల రాకపోకలకు వీలుగా ఇక్కడ 17 మీటర్ల సహజసిద్ధమైన లోతు అందుబాటులో ఉంది. దీంతో సముద్ర గర్భంలో డ్రెడ్జింగ్ చేయాల్సిన అవసరం ఏమాత్రం ఉండదు. అతిపెద్ద సరకు రవాణా నౌకలు, భారీ కంటైనర్ షిప్‌లు సముద్రం నుంచి నేరుగా బెర్త్‌ల దగ్గరకు చేరుకునే సదుపాయం ఇక్కడ ఉండటం ప్రాజెక్టుకు మరింత కలిసిరానుంది.

# స్థానిక సంస్థల ఎన్నికలు కూటమిలో కొలిక్కిరాని సీట్ల పంచాయితీ

స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమిలో సీట్ల లెక్కలు పీఠాల పంచాయితీ కొలిక్కిరాలేదు. టీడీపీ, జనసేన మధ్య మేయర్ సీట్లే హాట్‌టాపిక్‌గా మారాయి. మూడు సీట్ల దగ్గర టీడీపీ పట్టు, ఆరు సీట్ల కోసం జనసేన పంతం వెరసి కూటమిలో పీఠాల పంచాయితీ పీక్స్‌కు చేరింది. అటు మంగళవారం అర్ధరాత్రి దాటినా చర్చలు ఓ కొలిక్కి రాకపోవడం ఉత్కంఠ తారస్థాయికి చేరింది. అభ్యర్థులు బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్న వేళ సీట్ల సస్పెన్స్‌కు తెరపడుతుందా లేక కూటమి రాజకీయాల్లో కొత్త ట్విస్ట్ తప్పదా అనే చర్చ జోరందుకుంది. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం కోసం సాగుతున్న కసరత్తు మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పీఠాల దగ్గర చిక్కుముడిగా మారింది.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ఉదయం సీఎం చంద్రబాబుతో సమావేశమై సూచనలు తీసుకున్నారు. అనంతరం జనసేన కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపారు. అక్కడ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు అరగంట పాటు చర్చించారు. ఆ తర్వాత జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్‌తో చర్చలు కొనసాగించారు. రెండు గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలోనూ సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకోలేకపోయారు. జనసేన నేతలతో జరిగిన చర్చల వివరాలను ముఖ్యమంత్రికి వివరించేందుకు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. అయితే తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్‌తో కలిసి విజయవాడ దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు చంద్రబాబు వెళ్లడంతో చర్చలకు కొంత విరామం ఏర్పడింది. ఉత్సవాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత పల్లా, నిమ్మల మరోసారి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అర్ధరాత్రి ఒంటి గంట వరకూ చర్చలు కొనసాగాయి.ఓవైపు సీట్ల సర్దుబాటుపై చర్చలు కొనసాగుతుండగానే స్థానిక ఎన్నికలకు జనసేన తన సన్నద్ధతను వేగవంతం చేసింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం రాత్రి 'ఎక్స్' వేదికగా సమాచారం పంపించింది. ఆశావహుల దరఖాస్తుల స్వీకరణను జనసేన మూడు దశలుగా విభజించింది.తొలిదశలో కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లోని వివిధ పదవులకు పోటీ చేయాలనుకునే వారి వివరాలను పంపాలని సూచించింది. రెండో దశలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసేవారి దరఖాస్తులు సేకరించనుంది. మూడో దశలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలోకి దిగాలనుకునే వారి వివరాలను తీసుకోనుంది. పార్టీకి అందిన ప్రతి దరఖాస్తును జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించి అభ్యర్థులకు అవకాశం కల్పిస్తారని పార్టీ స్పష్టం చేసింది.ఒకవైపు



అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టిన జనసేన మరోవైపు కూటమిలో సీట్ల పంపకాలపై చర్చలు కొనసాగిస్తుండటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ రెండు పరిణామాల మధ్య స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలపై తుది కసరత్తు ఆసక్తికరంగా మారింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండటంతో అటు అభ్యర్థుల్లో హడావుడి ఇటు కూటమిలో సీట్ల టెన్షన్ నెలకొంది. బరిలోకి దిగేందుకు ఆశావహులు సమాయత్తమవ్వాల్సిన వేళ సీట్ల సర్దుబాటు మాత్రం ఇంకా సస్పెన్స్‌లోనే ఉంది. ఇవాళ్టికైనా పీఠాల పంచాయితీకి ఫుల్‌స్టాప్ పడుతుందా లేక కూటమి రాజకీయాల్లో కొత్త ట్విస్ట్‌కు తెరలేస్తుందా అనే విధంగా తాజా పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి.

# విజయవాడలో సందడిగా జాతీయ 'సరస్ మేళా' 576 స్టాళ్లతో ప్రదర్శన

విజయవాడలో జాతీయ స్థాయి 'సరస్ మేళా- 2026' లాంఛనంగా ప్రారంభమైంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారికంగా ప్రారంభించనున్నారు. 576 స్టాళ్లతో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేశారు.దసరా ఉత్సవాల వేళ విజయవాడలో మహిళా సాధికారతకు అద్దం పట్టేలా 'సరస్-2026' జాతీయ ప్రదర్శన లాంఛనంగా ప్రారంభమైంది. స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలు స్వయంగా తయారు చేసిన అద్భుతమైన ఉత్పత్తులతో పున్నమి ఘాట్ సమీపంలోని మైదానం సరికొత్త శోభను సంతరించుకుంది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఈ మేళాను అధికారికంగా ప్రారంభించనున్నారు.మహిళలు తయారు చేసిన వస్తువులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న లక్ష్యంతో సరస్ మేళాను భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు, హస్త కళాకారులు తమ అరుదైన ఉత్పత్తులతో విజయవాడకు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి స్థాయిలో ఓ జాతీయ స్థాయి సరస్ మేళా నిర్వహించడం ఇదే తొలిసారి. గతంలో గుంటూరులో కేవలం ప్రాంతీయ స్థాయిలోనే ఈ మేళాను నిర్వహించారు.విభిన్న ఉత్పత్తులు : ఈ భారీ జాతీయ ప్రదర్శనలో భాగంగా మొత్తం 576 స్టాళ్లను ముస్తాబు చేశారు. ఇందులో రాష్ట్రం నుంచి అత్యధికంగా




208 స్టాళ్లను కేటాయించగా, మిగతా స్టాళ్లలో దేశంలోని వివిధ రాష్ట్రాల మహిళా సంఘాలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం ప్రదర్శనను పలు విభాగాలుగా విభజించారు. చేతి వృత్తులకు సంబంధించి 191 స్టాళ్లు, చేనేత విభాగానికి చెందిన 193 స్టాళ్లు, విభిన్న రుచులతో కూడిన ఆహార విభాగాల్లో 41, ఆరోగ్యానికి మేలు చేసే సహజసిద్ధ (నేచురల్) ఆహార స్టాళ్లు 119 ఏర్పాటు చేశారు.సరస్ మేళాలో కొలువుదీరిన ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పర్యావరణహితమైన జనపనార (జూట్) ఉత్పత్తులు, రంగురంగుల ఆభరణాలు, వనమూలికలతో తయారు చేసిన హెర్బల్ సబ్బులు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటితో పాటు ప్రసిద్ధ కలంకారీ వస్త్రాలు, ఆకర్షణీయమైన చేనేత చీరలు, ఇంటి అలంకరణ వస్తువులు, పౌష్టికాహారమైన డ్రై ఫ్రూట్స్, స్థానిక హ్యాండీ క్రాఫ్ట్స్ కొనుగోలుదారులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.దుర్గమ్మ భక్తుల కోసమే పక్కపక్కనే : దసరా నవరాత్రుల సమయంలో ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఆ భక్తులంతా విజయవాడ ఉత్సవ్ 2.0తో పాటు సరస్ మేళాను కూడా సులభంగా సందర్శించుకునేలా వేదికలను పక్కపక్కనే ఏర్పాటు చేశారు. గురువారం నాడు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా ప్రారంభించే సమయానికి మొత్తం 576 స్టాళ్లు పూర్తిస్థాయిలో కొనుగోలుదారులకు అందుబాటులోకి రానున్నాయి."మేము ఈ సరస్ మేళాకు జూట్ (జనపనార) బ్యాగులు తీసుకువచ్చాం. ఈ జూట్ బ్యాగులు పర్యావరణానికి ఎలాంటి హాని చేయవు, మట్టిలో సులభంగా కలిసిపోతాయి. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేసి ఈ బ్యాగులను వినియోగించాలనే ఉద్దేశంతోనే వీటిని తయారు చేశాం. నేను సరస్ మేళాకు రావడం ఇదే మొదటిసారి. నలుగురు వర్కర్స్‌తో కలిసి ఈ బ్యాగుల తయారీ మొదలు పెట్టాను. సహజ సిద్ధమైన గోగినారతో వీటిని తయారు చేస్తాం. చిన్న పిల్లలు వాడుకునే పౌచ్‌ల దగ్గర నుంచి పెద్దపెద్ద లగేజి బ్యాగుల వరకు అన్నీ నేచురల్‌గా తయారుచేసి విక్రయిస్తున్నాం."-డ్వాక్రా మహిళ, స్టాల్ నిర్వాహకురాలు

# 'గేమ్ ఛేంజర్' ప్రాజెక్ట్‌పై పిడుగు! ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం బ్రేకులు!

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ దశలో భారీగా భూ లావాదేవీలు జరిగాయన్న ఫిర్యాదులు వచ్చాయని, అందుకే ప్రాజెక్టుకు మోర్త్ విముఖత చూపిస్తున్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లోని జైపుర్ ఆర్ఆర్ఆర్ విషయంలోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నట్లు సమాచారం. తెలంగాణ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టులోని ఉత్తర భాగం పనులు ప్రారంభం కావాల్సిన తరుణంలో ఊహించని పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఆమోద ప్రక్రియ దశలో ఈ ప్రాజెక్టుకు కేంద్రం స్థాయిలో బ్రేకులు పడినట్లు సమాచారం. ముఖ్యంగా ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించిన ఫైల్ దాదాపు ఆరు నెలలుగా కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లకుండా పెండింగ్‌లో ఉండటం గమనార్హం.గత రెండేళ్లలో ఈ రోడ్డు కోసం మూడుసార్లు టెండర్లు పిలిచారు. మూడోసారి టెండర్లకు సంబంధించి ఇప్పటికీ ఆమోదం లభించలేదు. అయితే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ ఖరారు సమయంలో, భారీగా భూ కొనుగోళ్లు జరిగాయన్న ఫిర్యాదులే ఈ జాప్యానికి కారణమని తెలుస్తోంది. ఈ కారణంగానే ప్రస్తుతం ఉన్న అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలపడానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) సుముఖంగా లేదని సమాచారం.



### ప్రాజెక్ట్ స్థితిగతులపై దిల్లీలో ఆరా

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో నిర్మించబోయే ఈ రోడ్డుకు జాతీయ రహదారి ఎన్‌హెచ్-161ఏఏగా గుర్తింపు లభించింది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ) ఈ ఏడాది ఏప్రిల్ 21న ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత మంత్రివర్గ ఆమోదం కోసం మోర్త్ నుంచి కేంద్ర కేబినెట్‌కు ఈ ప్రతిపాదనను పంపాల్సి ఉంది. అయితే ఈ ఫైల్ దాదాపు ఆరు నెలలుగా కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు స్థితిగతులపై ఆరా తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం ఇటీవల దిల్లీకి వెళ్లింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర విభాగం అలైన్‌మెంట్ ఖరారు సమయంలో, భారీ స్థాయిలో భూ కొనుగోళ్లు జరిగినట్లు అనేక ఫిర్యాదులు వచ్చాయని, అందుకే ప్రాజెక్టు ఆమోద ప్రక్రియ నిలిచిపోయిందని కేంద్ర మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపినట్లు సమాచారం. రాజస్థాన్‌లోని జైపుర్ రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు విషయంలోనూ భూ లావాదేవీలకు సంబంధించి ఇదే తరహా ఫిర్యాదులే వచ్చాయని కేంద్ర వర్గాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది.

### గడువు పొడుగిస్తూనే వచ్చారు

రీజినల్ రింగ్ రోడ్డు కోసం తొలుత 2024 డిసెంబర్‌లో టెండర్లు పిలిచారు. అయితే అప్పుడు దీన్ని నాలుగు లేన్ల రహదారిగా ప్రతిపాదించారు. 2025 నవంబర్‌లో రెండోసారి టెండర్లు పిలిచి, ప్రాజెక్ట్‌ను ఆరు లేన్లకు విస్తరిస్తూ ఆర్ఆర్ఆర్‌గా పేర్కొన్నారు. అనంతరం మళ్లీ ఈ ప్రాజెక్ట్‌ను రెండు ప్యాకేజీలుగా విభజిస్తూ ఈ ఏడాది మేలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) మూడోసారి టెండర్లు ఆహ్వానించింది. ఈ ఏడాది జులై 7నే వీటి బిడ్లను తెరవాల్సి ఉంది. కానీ అప్పటి నుంచి నెలనెలా గడువు పొడిగిస్తూ వస్తున్నారు. తాజా గడువు పొడగింపు అక్టోబర్ 22 వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఊహించని విధంగా కేంద్రం ఓ పిడుగు లాంటి అభ్యంతరం వ్యక్తం చేసింది.

### ఈ ప్రతిష్టంభనకు మరో కారణం ఉందా

గత రెండేళ్లలో ప్రాజెక్ట్‌కు సంబంధించి 90 శాతం భూసేకరణ ప్రక్రియ పూర్తయింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం ప్రాజెక్ట్‌కు రూ.1,292.5 కోట్ల పరిహారానికి అవార్డు సైతం ఖరారైంది. ఈ కీలక దశలో కేంద్ర మంత్రివర్గం ఫైల్‌ను పెండింగ్‌లో ఉంచడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భూ లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులే కారణమా లేక ఇంకేమైనా అంశం ఉందా అనేది తేలడం లేదు. దీంతో ప్రస్తుత అలైన్‌మెంట్‌తోనే ప్రాజెక్ట్ ముందుకు సాగడానికి అనుమతి లభిస్తుందా లేదంటే కేంద్రం మార్పులు చేర్పులపై దృష్టి సారిస్తుందా అన్న అనిశ్చితి నెలకొంది.

### ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం వివరాలివే

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం రహదారి పొడవు: 161.51 కి.మీ (సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు)లేన్ల సంఖ్య: ఆరు (గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వే) సేకరించాల్సిన మొత్తం భూమి: 1,918.5 హెక్టార్లు అవార్డుకు ఆమోదం పొందిన భూమి: 1,729.08 హెక్టార్లు ఇప్పటివరకు అవార్డు పరిహారం విలువ: రూ.1,292.5 కోట్లు భూసేకరణ పురోగతి: 90.1 శాతం ఉత్తర భాగం హోదా: జాతీయ రహదారి 161ఏఏ.

# యువతకు గుడ్‌న్యూస్ 2,721 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల



రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు అందజేసింది. డీఎస్సీ షార్ట్ నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2,721 పోస్టుల భర్తీకి షార్ట్ నోటిఫికేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు అందజేసింది. ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి డీఎస్సీ-2026 షార్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 2,721 టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. నవంబర్ 3వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. జనరల్ పాఠశాలలు, ప్రత్యేక విద్యా విభాగం, వివిధ విద్యా సొసైటీల పరిధిలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. జనరల్ పాఠశాలల్లో 2,111 పోస్టులు, ప్రత్యేక విద్యా విభాగంలో 350, విద్యా సొసైటీల పరిధిలో మరో 260 పోస్టులు ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌తో పాటు ప్రిన్సిపాల్, పీజీటీ, టీజీటీ, ఫిజికల్ డైరెక్టర్, పీఈటీ పోస్టులను భర్తీ చేయనున్నారు.డీఎస్సీ పరీక్షను ఆబ్జెక్టివ్ విధానంలో కంప్యూటర్ ఆధారిత పరీక్షగా నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను పూర్తి స్థాయి నోటిఫికేషన్‌లో ప్రకటిస్తారు. జిల్లాల వారీగా ఖాళీలు, అర్హతలు, వయోపరిమితి, ఫీజు, దరఖాస్తుల చివరి తేదీ, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, సర్టిఫికెట్ల పరిశీలనకు సంబంధించిన పూర్తి వివరాలను నవంబర్ 3వ తేదీలోపు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. డీఎస్సీ-2026 సిలబస్ ఇప్పటికే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం అధికారిక డీఎస్సీ ను సందర్శించవచ్చు.

## దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు.. 7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం

**ఈ నెల 20 వరకు అందుబాటులో ప్రత్యేక సర్వీసులు**

**ఆరు కీలక తేదీల్లో స్పెషల్ బస్సుల్లో 50 శాతం అధిక ఛార్జీల వసూలు**

**మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం యథాతథం**

**హైదరాబాద్‌లోని ప్రధాన కేంద్రాల నుంచి వివిధ జిల్లాలకు బస్సులు**



బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీదేవి వెల్లడించారు.పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక తేదీల్లో ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను 50 శాతం పెంచుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. అక్టోబరు 9, 10, 16, 17 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, తిరుగు ప్రయాణంలో అక్టోబరు 25, 26 తేదీల్లో ఈ పెరిగిన ఛార్జీలు వర్తిస్తాయి. అయితే, సాధారణ రోజుల్లో నడిచే బస్సుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం అన్ని బస్సుల్లో యథావిధిగా కొనసాగుతుంది.ఈ 7 వేల ప్రత్యేక బస్సుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్‌కు 3,533 బస్సులు కేటాయించారు. హైదరాబాద్ జోన్‌కు 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్‌కు 1,312 బస్సులు నడుస్తాయి. వీటితో పాటు నల్గొండకు 815, మహబూబ్‌నగర్‌కు 645, రంగారెడ్డి రీజియన్‌కు 440, మెదక్‌కు 255 బస్సులు ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి అక్టోబరు 16న 1,354, 17న 1,211 బస్సులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు బయలుదేరనున్నాయి.ప్రయాణికుల కోసం హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి వంటి ప్రధాన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పందిళ్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్ల వంటి సౌకర్యాలను కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రయాణికులు ముందుగానే టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## జనసేనలోకి వంగవీటి రాధ.. విజయవాడ మేయర్ రేసులో బిగ్ ట్విస్ట్!



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా విజయవాడ నగరంలో కీలక పరిణామం చోటుచేసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రముఖ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరనున్నారనే ప్రచారం ఊపందుకుంది. బుధవారం ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇటీవల వంగవీటి రాధా.. పవన్ కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ భేటీల తర్వాత ఆయన పార్టీ మార్పుపై ఊహాగానాలు బలపడ్డాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ఈ పరిణామం జరుగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా, విజయవాడ మేయర్ పీఠం అన్‌రిజర్వ్డ్ జనరల్‌గా కేటాయించడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.కూటమి పొత్తులో భాగంగా విజయవాడ మేయర్ సీటును జనసేనకు కేటాయించే అవకాశం ఉందని, ఆ పార్టీ తరఫున వంగవీటి రాధా లేదా ఆయన భార్య పుష్పవల్లిని బరిలోకి దింపాలని యోచిస్తున్నట్లు సమాచారం. వంగవీటి కుటుంబానికి విజయవాడలో ఉన్న బలమైన అనుచరగణం, చారిత్రక నేపథ్యం ఈ నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. అయితే, ఇదే సీటుపై టీడీపీ నుంచి కూడా బోండా ఉమా కుమారుడు రవితేజ వంటి వారు ఆసక్తి చూపుతుండటంతో ఉత్కంఠ నెలకొంది.గతంలో ప్రజారాజ్యం పార్టీలో పవన్ కల్యాణ్‌తో కలిసి రాధ పనిచేశారు. 2004 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 ఎన్నికల్లో టీడీపీ తరఫున స్టార్ క్యాంపెయినర్‌గా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేశారు. ప్రస్తుతం ఆయన చేరికపై మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతున్నప్పటికీ, పార్టీల నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## అల్పాహార పథకం సూపర్ హిట్.. బడుల్లో 22 శాతం పెరిగిన హాజరు!



ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రికగా ప్రారంభమైన అల్పాహార పథకం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరగడమే కాకుండా, వారిలో ఆరోగ్య పరమైన మార్పులు కూడా కనిపిస్తున్నాయని ఓ స్వతంత్ర సర్వే స్పష్టం చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకంపై 'థర్డ్ విజన్ రీసెర్చ్ అండ్ సర్వీసెస్' సంస్థ ఈ సర్వేను నిర్వహించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు హరే కృష్ణ మూమెంట్ (హెచ్‌కేఎం) చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఈ పథకం అమలవుతోంది. కొడంగల్‌తో పాటు కోస్గీ, బొంరాసిపేట, దోమ, తాండూరు సహా పది మండలాల్లోని పాఠశాలల్లో 1,153 మంది విద్యార్థులు, 575 మంది తల్లిదండ్రులు, 176 మంది ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఈ నివేదికను రూపొందించారు.

### సర్వేలో తేలింది ఇదే..

నివేదిక ప్రకారం, ఈ పథకం ప్రారంభమయ్యాక 60 పాఠశాలల్లో ఏకంగా 1,525 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. పాఠశాలల్లో అందిస్తున్న అల్పాహారాన్ని 99.9 శాతం విద్యార్థులు తింటుండగా, ఆకలితో అలమటించే వారి సంఖ్య 98.3 శాతం మేర తగ్గినట్లు తేలింది. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే హాజరు శాతం సగటున 20 నుంచి 22 శాతం పెరిగింది. ఉపాధ్యాయులు సైతం పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. 97.7 శాతం మంది సమయానికి అల్పాహారం అందుతోందని తెలిపారు.

### రుచి, నాణ్యతపై సానుకూల స్పందన

విద్యార్థుల్లో 92.7 శాతం మంది నాణ్యత బాగుందని చెప్పగా, 91.3 శాతం మంది రుచి బాగుందని కితాబిచ్చారు. మెనూలో బోండా-చట్నీ, దోశ-చట్నీలకు 95 శాతం పైగా విద్యార్థులు ఓటేశారు. అయితే, ఉప్మా-చట్నీకి కేవలం 75 శాతం మాత్రమే సానుకూల స్పందన లభించింది. మెనూలో వడను కూడా చేర్చాలని 29.2 శాతం మంది విద్యార్థులు కోరారు. నాణ్యతను మరింత మెరుగుపరచాలని కొందరు ఉపాధ్యాయులు సూచించారు.కొడంగల్‌లో విజయవంతమైన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబరు 9న అన్ని కిచెన్‌లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఉదయం పూట ఆకలితో తరగతులకు వచ్చే అవస్థను తప్పించి, చదువుపై ఏకాగ్రత పెంచే ఈ పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ టైమ్‌లో నడిస్తే బరువు ఇట్టే తగ్గుతారు



వరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసు కుందాం ఆరోగ్యంగా ఉండడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణలు. ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి వాకింగ్ ఎంతగానో సాయపడుతుందని చెబుతున్నారు. ఎవరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..మార్నింగ్ వాక్ రక్త ప్రసరణను మెరుగుపరిచి.. అధిక రక్తపోటును తగ్గిస్తుందని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇంకా ఎక్కువ శారీరక శ్రమ లేకుండానే గుండె కండరాలను బలోపేతం చేస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఉదయాన్నే నడవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుందని వివరిస్తున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 30 నిమిషాలు నడిస్తే బెల్లీ ఫ్యాట్ ఈజీగా బర్న్ అవుతుంది. అలాగే జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందని అంటున్నారు.మార్నింగ్ వాక్ చేయటం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. దీంతోపాటు గుండెజబ్బులు, స్ట్రోక్స్ వంటి సమస్యల్ని కూడా దూరం చేసుకోవచ్చు అంటున్నారు. వాకింగ్‌తో బాడీలో కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఉదయాన్నే నడిస్తే శక్తి పెరుగుతుంది. బాడీతో పాటు మైండ్ రీఫ్రెష్ అవుతుంది. యాక్టివ్‌గా ఉంటారు.

## బీర్ లవర్స్ ఇది మీ కోసమే
## చల్లటి బీర్లు తెగ తాగేస్తున్నారా.. మీ బాడీ షెడ్డుకే



చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఆ వివరాలు ఇలా..చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. చల్లటి బీరు నోట్లో పడగానే హుషారు ఎక్కువై టెంపరేచర్లు పడిపోయిన ఫీలింగ్ వచ్చేస్తుంది. ఇలా వేసవికాలంలో బీర్లను మంచినీళ్లలో లేపడం మద్యం ప్రియులకు అలవాటైన పని. ఇక యువతరం గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. చల్లటి బీర్ల కోసం కొన్ని కిలోమీటర్లు వెళ్లి అయిన తెచ్చుకుంటారు. అసలే 40 డిగ్రీలు దాటుతున్న ఈ ఎండల్లో చల్లటి బీరు తాగడం మంచిదేనా.? ఒకవైపు ఎండలు మండిపోతుంటే చల్ల చల్లని బీరును శరీరంలోకి పంపించడం ఎంతవరకు సేఫ్.? టెంపరేచర్లు హెవీగా ఉన్నప్పుడు చల్లని బీర్ తాగడం వల్ల ఆరు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## మరణం తర్వాత ఆత్మ ప్రయాణం ఎలా ఉంటుందో తెలుసా..?



గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా మన జీవిత ప్రయాణాన్ని ఎలా పవిత్రంగా మార్చుకోవాలో కూడా మార్గదర్శనం దచేస్తుంది. మరణం తర్వాత ఆత్మ పరిస్థితి, కర్మ ఫలితాల గురించి గరుడ పురాణంలో వివరించబడింది. జీవితం సార్థకం కావాలంటే ధర్మబద్ధంగా ఉండాలని గరుడ పురాణం స్పష్టంగా చెబుతుంది.గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా.. ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి కూడా ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. మరణం తర్వాత నిజం ఏంటి, అబద్ధం ఏంటి అనే విషయాలను ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. గరుడ పురాణం మరణం తర్వాత జరిగే విషయాలను, కర్మ ఫలాలను, జీవితం అసలైన ఉద్దేశాన్ని వివరంగా తెలిపింది. సరైన ప్రవర్తన అవసరమని, ధర్మ మార్గాన్ని అనుసరించాలని గరుడ పురాణం చెప్పింది. గరుడ పురాణంలోని ముఖ్యమైన విషయం ఏంటంటే.. మనిషి తన జీవితంలో పొందిన అనుభవాల ద్వారానే మరణానంతర జీవితాన్ని కూడా అర్థం చేసుకోగలడు.

## బార్లీ నీళ్లతో బీపీ, షుగర్ కంట్రోల్ ఇంకా బోలెడు బెనిఫిట్స్ తెలిస్తే అసలే వదిలిపెట్టరు..!



ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండలకు ఉక్కపోత, డీహైడ్రేషన్ వంటివి సమస్యలు ప్రతి ఒక్కరినీ ఇబ్బందిపెడుతుంటాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు ఎక్కువగా చల్లనీ పానీయాలు, కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే, వేసవిలో బార్లీ నీళ్లు కూడా అద్భుతంగా ఔషధంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. బార్లీ నిటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది. బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది.బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు. బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు.బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది. బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది.అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది.

# రాజస్థాన్‌లోని టోంక్.. ఫ్యామిలీ టూర్‌కి బెస్ట్.. ఏమి చూడాలంటే









జైపూర్ నగరానికి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం, టోంక్ రాజస్థాన్‌లోని అత్యంత ఆసక్తికరమైన ప్రదేశాలలో ఒకటి. పాత హవేలీలు, మసీదులకు ప్రసిద్ధి చెందింది. 17వ శతాబ్దంలో స్థాపించబడిన టోంక్ పట్టణం అనేక భవనాలు, మసీదులు. బ్రిటిష్ వలస భవనాలకు ఆతిథ్యమిచ్చింది. ఈ క్రాస్-సాంస్కృతిక పట్టణం రాజ్‌పుత్ భవనాలు, ముస్లిం వాస్తుశిల్పాల మిశ్రమం, ఇది ఈ పట్టణాన్ని ఇతరుల నుండి వేరు చేస్తుంది. సాంస్కృతిక వారసత్వం మరియు అద్భుతమైన నిర్మాణాలతో సమృద్ధిగా ఉన్న టోంక్ ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది.హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది.

1 / 5

బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం చహమనా పాలకుడు విగ్రహరాజా %×ఎ% చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం %శా.ణ%.లో చహమనా పాలకుడు విగ్రహరాజా చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజ ే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.

2 / 5

డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.

3 / 5

జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.

4 / 5

హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్ధిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్ధిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.

# సెకండ్ హ్యాండ్ కారు తీసుకొంటున్నారు ముందుగా ఇవి తెలుసుకోండి..!



సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు. ఈ టిప్స్ తెలుసుకొని ఆచరిస్తే సమస్య నుంచి బయటపడవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.



# ఈసారి ఇలా చేసి చూడండి
# మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు

ఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి. తర్వాత ఉప్పు వేసిన నీటిలో కొంతసేపు ఉంచాలి. ఇది కాకరకాయలో ఉండే చేదును కొంతమేర తగ్గిస్తుంది. ఆపై కాకరకాయ తొక్కను తీసి చిన్న గుండ్రని ముక్కలుగా కట్ చేసుకోవాలి. విత్తనాలను తీసేయాలి. తరువాత ఉల్లిపాయను కూడా కాకరకాయ పరిమాణానికి సమానంగా చిన్న ముక్కలుగా కోయాలి. ముక్కలు ఒకే సైజులో ఉండేలా చూసుకోవడం ముఖ్యం తద్వారా మిశ్రమం బాగా కలుస్తుంది. దీఇప్పుడు కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలను నీటిలో వేసి సుమారు రెండు నిమిషాలు మరిగించాలి. మరిగిన తర్వాత కాకరకాయ మెత్తబడుతుంది. వెంటనే గ్యాస్ ఆపి, మిశ్రమాన్ని పక్కకు పెట్టి చల్లబరచాలి. చల్లబడ్డాక ఒక పాన్ తీసుకుని అందులో నూనె వేసి బాగా వేడి చేయాలి. నూనె వేడయ్యాక కాకరకాయ ముక్కలు వేసి జీలకర్ర జత చేయాలి. కొద్దిగా పసుపు కూడా వేసి కలిపి మిశ్రమం నూనె పసుపు రంగులోకి మారే వరకు వేయించాలి. కాకరకాయ కూరను మరింత రుచిగా చెయ్యడానికి ఉడికించిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు ఒక గిన్నెలో వేసుకొని కొంచెం నూనెలో మధ్య మంట మీద వేయించాలి. తర్వాత వేయించిన సోంపు పొడి, జీలకర్ర పొడి, కొత్తిమీర పేస్ట్, కారం కూడా వేసి కలపాలి. దీనివల్ల కూరకు మంచి వాసన వస్తుంది. ఇప్పుడు రుచికి సరిపడా ఉప్పు వేయాలి. కొంచెం అమ్చూర్ పొడి కూడా వేసి బాగా



కలపాలి. అన్ని కలిసిన తర్వాత కొద్దిగా చక్కెర వేసి కలిపితే కాకరకాయ కొంచెం తియ్యగా కూడా ఉంటుందిఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి.

# స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి రూ.35 లక్షలు నష్టపోయిన వ్యక్తి

## చివరికి రూ.65 లక్షల అప్పులు




స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి కోట్ల రూపాయలు సంపాదించవచ్చని చాలా మంది అనుకుంటారు. కానీ అది అందరికీ సాధ్యం కాదు. చాలా మంది స్టాక్ మార్కెట్ పెట్టుబడి పెట్టి తక్కువ కాలంలోనే కోటీశ్వరులు కావాలనుకుంటారు. ముఖ్యంగా ఇంట్రా డే ట్రేడింగ్, ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్ ట్రేడింగ్ చేస్తారు. ఇలా చేసి రూ.లక్షలు నష్టపోయిన వారు చాల మందే ఉన్నారు. కొంత మంది అప్పులు చేసి స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసి నష్టపోయి ప్రాణాలు కూడా తీసుకున్నారు. తాజాగా ఓ వ్యక్తి అప్పు చేసి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి ఏకంగా రూ.69 లక్షలు నష్టపోయాడు. ఇందుకు సంబంధించి ఆ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి 2021లో దాదాపు రూ.35 లక్షలు అప్పుగా తీసుకుని స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్ చేశాడు. అయితే మార్కెట్ పడిపోవడంతో భారీగా నష్టాలు వచ్చాయి. ఆ తర్వాత అతను ఉద్యోగం కూడా కోల్పోయాడు. దీంతో తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించలేక పోయాడు. ఫలితంగా అప్పులపై వడ్డీలు, జరిమానాలు, ఇతర ఛార్జీలు పడి ఐదేళ్ల కాలంలో కట్టాల్సిన అప్పు ఏకంగా రూ.69 లక్షలకు పెరిగింది. అతన వద్ద ఉన్న పీఎఫ్ డబ్బులు కూడా పూర్తి డ్రా చేసి వాడేశాడు. అతని వద్ద ఎలాంటి ఆస్తులు, సేవింగ్స్ కూడా లేవు. అప్పులు ఇచ్చినవారు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని అతను రెడిట్ లో రాసుకొచ్చాడు. ాశ్రీంశీ =ఝుం లాభనష్టాల మధ్య ఊగిసలాడుతున్న స్టాక్ మార్కెట్.. ఐటీ షేర్లకు కాస్త ఊపిరి.. తాను చేసిన తప్పు తన కుటుంబం పాలిట శాపంగా మారిందన్నాడు. అతడి పోస్ట్ నెటిజన్లు స్పందించారు. స్థానిక కోర్టుల్లోని లీగల్ ఎయిడ్ సెల్ ను ఆశ్రయించాలని సలహా ఇచ్చారు. వ్యక్తిగత దివాలా ప్రక్రియను, చట్టపరమైన మార్గాలను అన్వేషించాలని పేర్కొన్నారు. సమస్య వచ్చినప్పుడు పారిపోకుండా, చట్టపరమైన హక్కులను తెలుసుకుని ఎదుర్కొవడమే ఏకైక పరిష్కారమని సూచించారు. మరికొంత మంది నెటిజన్లు.. అత్యాశకు పోయి అప్పుల పాలు అయ్యావని ఎద్దేవా చేస్తున్నారు. అప్పు చేసి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టడం ఏంటీ బ్రో కామెంట్ చేస్తున్నారు. అయితే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి ఎప్పుడైనా రిస్క్ అని నిపుణులు చెబుతున్నారు. డబ్బు ఉంటే పెట్టుబడి పెట్టొచ్చు. కానీ అప్పులు చేసి మరి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టడం చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. మార్కెట్ లో పెట్టుబడులు పెట్టే ముందు నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. లేదంటే.. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మంచిదని సూచిస్తున్నారు. ఫండ్లలో కూడా రిస్క్ ఉంటుందని గమనించాలని గుర్తు చేస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. ఆ మార్గంలో తప్పనున్న ట్రాఫిక్ తిప్పలు..!



హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. చాలా చోట్ల భాగ్యనగరం ఔటర్ రింగ్ రోడ్ దాటి పోయింది. జనాభా కూడా శరవేగంగా పెరుగుతోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కాకుండా పక్క రాష్ట్రం ఏపీ నుంచి హైదరాబాద్ భారీగా వలసలు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సిటీలో ట్రాఫిక్ భారీగా పెరిగిపోయింది. కొన్ని మార్గాల్లో 5 కి.మీ దూరానికి 30 నిమిషాల సమయం పడుతుంది. అందుకే ట్రాఫిక్ తగ్గించేందుకు సిటీలో చాలా చోట్ల ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి తీసుకొచ్చారు. అయినప్పటికీ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ తీవ్రంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో మరికొన్ని ఫ్లై ఓవర్లు, డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించడానికి ప్రభుత్వం నిర్మించింది. ఇప్పటికే సికింద్రాబాద్ శామీర్ పేట మార్గం డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడర్ల పనులు కొనసాగుతున్నాయి. తాజాగా ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. నగరంలో ఎక్కువ ట్రాఫిక్ ఉండే ఎల్బీనగర్, హయత్‌నగర్ మార్గంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గుడ్ న్యూస్.. వారి బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్న రూ. 1,53,913..! డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి అయితే విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కష్టాలు తగ్గే అవకాశం ఉంది. వీటితో పాటు కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జల శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా గడ్కరీ సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది. ఈ భేటీలో హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంపైనా కూడా చర్చ జరిగినట్లు సమాచారం. నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఇండియన్ రోడ్' కాంగ్రెస్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని గడ్కరీని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆహ్వానించారు. కాగా పంజాగుట్ట, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి రోడ్డును కలుపుతూ ఆరు లేన్లతో 4 కి.మీ. మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేబీఆర్ పార్కు చుట్టూ ఏడు కూడళ్లలో అండర్‌పాస్‌లు, స్టీలు వంతెనలు నిర్మించే పనులను రద్దు చేస్తూ.. బదులుగా పొడవైన పైవంతెన నిర్మాణానికి ఒకే చెప్పింది. పంజాగుట్ట, హైటెక్‌సిటీ మధ్య నిత్యం లక్షకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఆయా వాహనాలు పంజాగుట్ట నాగార్జున సర్కిల్, టీవీ9 ఆఫీస్, ముగ్ధ జంక్షన్ సిగ్నళ్ల కారణంగా 5 నుంచి 10 నిమిషాలు ఆగాల్సి వస్తుంది. అయితే ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వాహనదారులు ట్రాఫిక్ తిప్పలు తప్పనున్నాయి. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్ రద్దు చేస్తారా.. నిర్మలా సీతారామన్ ఏమన్నారంటే..!




లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ సంప్రదింపుల సమయంలో దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను తొలగింపుపై అభిప్రాయాలను వినడానికి ప్రభుత్వం ఆసక్తిగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఆమె ఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో మాట్లాడారు. ఈ చర్చలో సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను వివిధ ఆస్తి తరగతులను ఒకే విధంగా పరిగణించాలా వద్దా అనే విషయం కూడా ఉందని సీతారామన్ అన్నారు. రాబోయే కేంద్ర బడ్జెట్ సన్నాహాలు ప్రారంభమైనందున, దీనిపై వ్యాఖ్యానించడానికి ఇది చాలా తొందరపాటు అవుతుందన్నారు.భారతదేశం, విదేశాలలో ఉన్న పెట్టుబడిదారులు మూలధన లాభాలు, వివిధ ఆస్తి వర్గాలపై పన్నుల గురించి చర్చిస్తున్నారని, వారి అభిప్రాయాలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీతారామన్ అన్నారు. దీర్ఘకాలిక పెట్టుబడులను ప్రోత్సహించడానికి, విదేశీ మూలధన ప్రవాహాలను స్థిరీకరించడంలో సహాయపడటానికి ఈక్విటీ పెట్టుబడులపై పన్నును రద్దు చేయాలని ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక ప్రతిపాదించిన ఒక రోజు తర్వాత ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈక్విటీలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నును రద్దు చేస్తూ, ఈక్విటీ పెట్టుబడులను కొనసాగించే కాలాన్ని రెండు లేదా మూడు సంవత్సరాలకు పొడిగించడాన్ని పరిశీలించాలని ఎస్‌బిఐ రీసెర్చ్ తెలిపింది. ాశ్రీంశీ =ఝుం రష్యాతో కాళ్లబేరానికి ట్రంప్.. డీజిల్ కొనుగోలుకు అమెరికా సిద్ధమని ప్రకటన.. ఆంక్షలు ఎత్తివేత.. పెట్టుబడులను కొనసాగించే కాలాన్ని 2-3 సంవత్సరాలకు పొడిగించి ఈక్విటీపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నును రద్దు చేయడం ద్వారా ఈక్విటీ రంగంలోకి వస్తున్న హాట్ మనీ ప్రవాహాలను అరికట్టే అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించాలని నివేదికలో పేర్కొంది. భారతీయ ఈక్విటీలలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిరంతరంగా అమ్మకాలు జరుపుతున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన వచ్చింది. అక్టోబర్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 44,166 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దీంతో 2026 నాటికి వారి మొత్తం ఈక్విటీ ఉపసంహరణలు రూ. 3.04 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈక్విటీ పెట్టుబడులపై విదేశీ ఇన్వెస్టర్లకు ప్రస్తుతం పన్ను రేటు 12.5 శాతంగా ఉంది. కేంద్ర బడ్జెట్ 2026, 2024లో ప్రవేశపెట్టిన విధానాన్ని కొనసాగిస్తూ, లిస్టెడ్ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లకు ఈ రేటును యథాతథంగా ఉంచింది. ఎగుమతి ఆదాయాల స్వదేశీకరణను సరళీకృతం చేయాలని, దాదాపు ఆరు నెలల సహేతుకమైన కాలపరిమితిని విధించాలని ఎస్‌బిఐ రీసెర్చ్ తెలిపింది. కాగా రూపాయి అస్థిరతను అరికట్టడంపై ఆర్‌బిఐ దృష్టి సారించిందని సీతారామన్ అన్నారు. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణించడంపై కూడా సీతారామన్ ప్రస్తావించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కరెన్సీని ఒక నిర్దిష్ట స్థాయిలో స్థిరీకరించడం కంటే, దాని అధిక అస్థిరతను పరిమితం చేయడంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# మళ్లీ భగ్గుమన్న క్రూడ్.. 110 డాలర్ల దిశగా పరుగు

**మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలతో పెరుగుతున్న ముడిచమురు ధరలు**

**సౌదీ అరేబియాపై హౌతీల దాడులతో సరఫరాపై ఆందోళన**

**ధరల పెరుగుదలతో భారత్‌పై ఆర్థిక భారం, ద్రవ్యోల్బణం ముప్పు**

**హర్మూజ్ జలసంధిలో రవాణా అనిశ్చితి కూడా ఓ కారణం**



అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు మరోసారి భగ్గుమంటున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల కారణంగా సరఫరాపై ఆందోళనలు పెరగడంతో, క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల సమీపానికి దూసుకెళ్తోంది. బుధవారం నాటి ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 106.58 డాలర్ల వద్ద ఉండగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూఐ) 94.94 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది.సౌదీ అరేబియాలోని చమురు క్షేత్రాలే లక్ష్యంగా దాడులు జరగడం, వ్యూహాత్మక హర్మూజ్ జలసంధిలో రవాణాకు ముప్పు పొంచి ఉండటం వంటి పరిణామాలు ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై దాడులను తీవ్రతరం చేశారు. అక్టోబరు 13న ధహ్రాన్‌లోని సౌదీ అరామ్‌కో పరిపాలన భవనంపై అనుమానిత దాడి జరగడం, స్వల్పంగా అగ్నిప్రమాదం సంభవించడంతో ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుల్లో ఒకటైన సౌదీలో భద్రతపై ఆందోళనలు వెల్లువెత్తాయి.మరోవైపు, ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో ట్యాంకర్లపై దాడులు జరుగుతాయేమోనన్న భయాలు సరఫరా గొలుసును దెబ్బతీస్తున్నాయి. ఇక్కడి అనిశ్చితి కారణంగా రవాణా ఆలస్యమైతే, ఉత్పత్తి సాధారణంగా ఉన్నప్పటికీ మార్కెట్‌లో కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ట్రేడర్లు భయాందోళనలకు గురవుతున్నారు. రష్యా నుంచి డీజిల్ ఎగుమతులు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, పశ్చిమాసియాలో నెలకొన్న ప్రమాద తీవ్రతను అది భర్తీ చేయలేకపోవచ్చని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఈ ధరల పెరుగుదల ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడనుంది. దేశీయ అవసరాల్లో అధిక శాతం ముడిచమురును దిగుమతి చేసుకునే భారత్‌కు, ధరలు పెరిగితే దిగుమతి బిల్లు భారీగా పెరుగుతుంది. ఇది వాణిజ్య లోటును పెంచి, రూపాయి విలువపై ఒత్తిడికి దారితీస్తుంది. మరోవైపు, చమురు మార్కెటింగ్ కంపెనీలపై భారం పడటంతో పాటు, రవాణా, ఉత్పాదక వ్యయాలు పెరిగి ద్రవ్యోల్బణం మరింత ఎగబాకే ప్రమాదం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారితేనేగానీ చమురు ధరలు దిగివచ్చే అవకాశం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఈ శతాబ్దపు టాప్-10 బౌలర్లు.. వార్న్, అండర్సన్ తర్వాత బూమ్రా

**ఈ శతాబ్దపు అత్యుత్తమ బౌలర్ల జాబితా విడుదల**

**ఇంగ్లండ్ ఆటగాళ్లు జాస్ బట్లర్, స్టువర్ట్ బ్రాడ్ రూపొందించిన జాబితా**

**భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు మూడో స్థానం**

**అశ్విన్, కుంబ్లే వంటి దిగ్గజాలకు దక్కని చోటు**



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బూమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 21వ శతాబ్దంలో అత్యుత్తమ బౌలర్లలో మూడో స్థానంలో నిలిచి, తన సత్తాను మరోసారి ప్రపంచానికి చాటాడు. ఇంగ్లండ్ ప్రస్తుత ఆటగాడు జాస్ బట్లర్, మాజీ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ కలిసి రూపొందించిన టాప్-10 బౌలర్ల జాబితాలో బూమ్రా ఈ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తమ 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' అనే పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో వారు ఈ జాబితాను విడుదల చేశారు.బట్లర్, బ్రాడ్ జాబితాలో ఆస్ట్రేలియా దివంగత లెగ్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ అగ్రస్థానంలో నిలవగా, ఇంగ్లండ్ పేస్ గుర్రం జేమ్స్ అండర్సన్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వారి తర్వాత మూడో స్థానంలో బూమ్రాకు చోటివ్వడం విశేషం. ఈ క్రమంలో బూమ్రా.. ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మెక్‌గ్రాత్ (4వ స్థానం), శ్రీలంక స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ (6వ స్థానం), దక్షిణాఫ్రికా పేస్ తుఫాన్ డేల్ స్టెయిన్ (7వ స్థానం) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు.ఈ జాబితాలో ఆస్ట్రేలియా ప్రస్తుత కెప్టెన్ పాట్ కమిన్స్ ఐదో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాకు చెందిన డేల్ స్టెయిన్, కగిసో రబడ, షాన్ పొలాక్ వరుసగా 7, 8, 9 స్థానాల్లో ఉండగా, ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ పదో స్థానంతో జాబితాను పూర్తి చేశాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 243 మ్యాచ్‌లు ఆడిన బూమ్రా, ఇప్పటివరకు 511 వికెట్లు పడగొట్టాడు. తన అసాధారణ బౌలింగ్ యాక్షన్‌తో స్వదేశీ పిచ్‌లపైనే కాకుండా, ముఖ్యంగా విదేశీ గడ్డపై టెస్టుల్లోనూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. అయితే, రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లే, రవీంద్ర జడేజా, నాథన్ లియాన్ వంటి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లకు ఈ జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఏదేమైనా, సమకాలీన క్రికెటర్ల నుంచి ఈ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం బూమ్రా కెరీర్‌కు లభించిన ఓ గొప్ప గుర్తింపుగా క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.

# క్రికెట్ గ్లామర్ కు ఆవల దేశవాళీ హీరో.. రంజీలో రాణిస్తున్న హితేష్ వాలుంజ్

**రంజీ ట్రోఫీలో 5 వికెట్లతో రాణించిన మహారాష్ట్ర స్పిన్నర్ హితేష్ వాలుంజ్**

**రంజీ అరంగేట్రం కోసం 16 ఏళ్లుగా వేచిచూసిన వైనం**

**ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని క్రికెట్‌లో కొనసాగిన పోరాటం**

**33 ఏళ్ల వయసులోనూ భారత జట్టుకు ఆడాలనే పట్టుదల**

**గతంలో పూజారాను రెండుసార్లు ఔట్ చేసి.. తొలి సీజన్‌లో 41 వికెట్లు**




ఐపీఎల్ గ్లామర్, అంతర్జాతీయ స్టార్ల ఆధిపత్యం కనిపిస్తున్న భారత క్రికెట్‌లో, తెర వెనుక నిశ్శబ్దంగా పోరాడే దేశవాళీ యోధుల కథలు ఎన్నో. అలాంటి ఓ స్ఫూర్తిదాయక ప్రస్థానం మహారాష్ట్ర ఎడమచేతి స్పిన్నర్ హితేష్ వాలుంజ్‌ది. రంజీ ట్రోఫీలో ఆడేందుకు ఏకంగా 16 ఏళ్లు ఎదురుచూసి, ఇటీవలి సీజన్ తొలి మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు పడగొట్టి తన సత్తా ఏమిటో నిరూపించుకున్నాడు. 14 ఏళ్ల వయసులో క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన వాలుంజ్‌కు రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసే అవకాశం 30 ఏళ్ల వయసులో వచ్చింది. మధ్యలో ఎన్నో ఆటుపోట్లు. మధ్యతరగతి కుటుంబ నేపథ్యం కావడంతో, తల్లిదండ్రులు స్థిరమైన ఉద్యోగం చూసుకోమని ఒత్తిడి తెచ్చారు. అతడి తల్లి టిఫిన్ బ్యాగులు కుట్టేది, తండ్రి కూలీ. అయినా క్రికెట్‌పై మమకారంతో మరో రెండేళ్లు ప్రయత్నించాలని నిర్ణయించుకున్నాడు. "రంజీ ట్రోఫీ ఆడాలనేది నా కల. దానికోసం 16 ఏళ్లు వేచిచూడాల్సి వచ్చింది" అని తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నాడు.ఆర్థిక అవసరాల కోసం గోవా, కశ్మీర్ వంటి ప్రాంతాల్లో జరిగే క్యాష్ ప్రైజ్ టోర్నమెంట్లు ఆడాడు. 2022లో చెన్నై సూపర్ కింగ్స్‌కు నెట్ బౌలర్‌గా ఎంపికవడం అతడికి మానసిక స్థైర్యాన్నిచ్చింది. రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, కేదార్ జాధవ్ వంటి వారి మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడింది.గతంలో సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 14 వికెట్లు తీసి, చతేశ్వర్ పూజారాను రెండు ఇన్నింగ్స్‌లలోనూ ఔట్ చేశాడు. ఆ రంజీ సీజన్‌లో 41 వికెట్లు, తర్వాతి సీజన్‌లో 29 వికెట్లతో సత్తా చాటాడు. తాజాగా సర్వీసెస్‌పై జరిగిన మ్యాచ్‌లో 29 ఓవర్లు వేసి 8 మెయిడెన్లతో 5 వికెట్లు పడగొట్టి మహారాష్ట్రకు తొలి ఇన్నింగ్స్‌లో కీలక ఆధిక్యాన్ని అందించాడు.33 ఏళ్ల వయసులోనూ భారత జట్టుకు ఆడాలనే కలను వదులుకోలేదు. "33 ఏళ్ల సరన్ష్ జైన్ భారత్‌కు ఆడగలిగినప్పుడు, నేను ఎందుకు ఆడలేను వచ్చే ఏడాది టీమిండియాకు ఆడాలని 100 శాతం నమ్మకంతో ఉన్నాను" అని వాలుంజ్ ధీమా వ్యక్తం చేశాడు. అతని కథ దేశవాళీ క్రికెట్‌లో రాణించాలని తపించే ఎందరో ఆటగాళ్లకు స్ఫూర్తినిస్తోంది.

# పాక్ ఆటగాళ్లతో కూడిన జట్టులో నా పేరా.. టోర్నీ నిర్వాహకులపై శిఖర్ ధావన్ ఫైర్!

**వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్‌లో తన పేరును వాడటంపై గబ్బర్ ఆగ్రహం**

**అనుమతి లేకుండా తనను జట్టులోకి తీసుకున్నారని ఆరోపణ**

**నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరిక**

**పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా ఉన్న ఆసియా వారియర్స్ జట్టులో ధావన్ పేరు**

**ఈ వార్తలను నమ్మవద్దని అభిమానులకు, మీడియాకు విజ్ఞప్తి**



టీమిండియా మాజీ ఓపెనర్, స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ఓ టీ20 టోర్నమెంట్ నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన అనుమతి లేకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా టోర్నమెంట్‌లో ఆడుతున్నట్టు ప్రకటించడంపై మండిపడ్డాడు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. 'వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్' అనే టోర్నీలో తన పేరును చేర్చడంపై ధావన్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు.ఈ విషయంపై ట్వీట్ చేసిన ధావన్.. "వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్‌లో పాల్గొనే ఆటగాళ్ల జాబితాలో నా పేరు ఉండటం నా దృష్టికి వచ్చింది. నిర్వాహకులు నాకు తెలియకుండా, నా అనుమతి లేకుండా నా పేరును వాడుకున్నారు. ఈ విషయంపై నా బృందం తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి అనధికారిక ప్రకటనలను నమ్మవద్దని, వాటి ఆధారంగా వార్తలు ప్రసారం చేయవద్దని మీడియాను, నా అభిమానులను కోరుతున్నాను. మీ ప్రేమ, మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని" అని పేర్కొన్నాడు.నివేదికల ప్రకారం.. ఈ టోర్నీ కోసం ప్రకటించిన 'ఆసియా వారియర్స్' జట్టులో శిఖర్ ధావన్ పేరును చేర్చారు. ఈ జట్టులో ధావన్‌తో పాటు మరికొందరు భారత మాజీ ఆటగాళ్లు రాహుల్ శర్మ, గుర్కీరత్ సింగ్ మాన్, అభిమన్యు మిథున్ పేర్లు కూడా ఉన్నాయి. ఆశ్చర్యకరంగా ఇదే జట్టులో పాకిస్థాన్‌కు చెందిన మాజీ క్రికెటర్లు సోహైల్ తన్వీర్, ఇఫ్తికార్ అహ్మద్, మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ వంటి వారి పేర్లను కూడా నిర్వాహకులు ప్రకటించాడు.భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లతో కూడిన జట్టులో తన పేరును చేర్చడంపై ధావన్ తీవ్రంగా స్పందించాడు. ఈ టోర్నమెంట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు. ఒక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఆటగాడి పేరును, అతని అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోవడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతుండగా, ధావన్ మాత్రం చట్టపరమైన పోరాటానికి సిద్ధమవుతున్నాడు.



# డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట.. ఎందుకో తెలుసా.. ?

రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో 'ఢీ' నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.



# 'మండాడి' తర్వాత సుహాస్ కొత్త సినిమా ఇదే

మండాడితో మంచి విజయాన్ని అందుకున్న సుహాస్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. సుహాస్ ప్రధాన పాత్రలో, రాజేంద్ర బాల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. సంజనా కృష్ణమూర్తి కథానాయిక. కార్తికేయన్ సంతానం, వార్తికా జైన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌ని 'హైడ్ అండ్ సిల్క్'గా ఖరారు చేసింది చిత్రబృందం. ఈ మేరకు సోషల్ మీడియాలో టైటిల్ ప్రోమోను విడుదల చేసింది. సుహాస్-సంజన ప్రేమ చిగురించిందని తెలుపుతూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో సుహాస్ సరసన సంజన కృష్ణమూర్తి హీరోయిన్‌గా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి, నందు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతోనే రాజేంద్ర బాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో త్వరలోనే విడుదల కానుంది.

## ట్వీట్‌తో క్లారిటీ

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో 'రాకా' చేస్తున్నాడు. దీని తర్వాత లెక్క ప్రకారం లోకేశ్ కనగరాజ్‌తో కలిసి మూవీ చేయాలి. చాన్నాళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంట్ వీడియోని కూడా రిలీజ్ చేశారు. అప్పటినుంచి టీమ్ సైలెంట్ అయిపోయేసరికి మూవీ ఆగిపోయిందని పుకార్లు షికారు చేశాయి. గత కొన్నిరోజుల నుంచి ఈ వార్తలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో అంతా ఇది నిజమేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఒక్క ఫొటోతో లోకేశ్ క్లారిటీ ఇచ్చేశాడు. 'ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ త్వరలోనే' అని ట్వీట్ చేసిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్.. బన్నీతో కలిసి మాట్లాడుతున్న లేటెస్ట్ ఫొటోని పోస్ట్ చేశాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై వార్తలన్నీ రూమర్స్ అని తేలిపోయాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి షూటింగ్ మొదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇతర వివరాలు ఏంటనేది టీమ్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది.



# మైత్రీ ఇన్ లవ్.. హీరోయిన్‌గా సడన్ సర్‌ప్రైజ్

ఒకప్పుడు హీరోగా ఎన్నో సినిమాలు చేసి ప్రస్తుతం సహాయ నటుడు, విలన్ పాత్రలు చేస్తున్న శ్రీకాంత్.. తన వారసుల్ని ఒక్కొక్కరిగా ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నాడు. ఇప్పటికే కొడుకు రోషన్.. హీరోగా మూడు మూవీస్ చేశాడు. 'ఏమో ఏమో ఇది' అని ఓ చిత్రం చేస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ కూతురు మేధ కూడా హీరోయిన్ అయిపోయింది. ఈ మేరకు ప్రకటన చేశారు.మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ తీస్తున్న ఓ ప్రేమకథా సినిమాతో మేధా.. హీరోయిన్‌గా పరిచయమవుతోంది. జై జాస్తి అనే కుర్రాడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇతడు గతంలో 'రాజమండ్రి రోజ్ మిల్క్' అనే మూవీ చేశాడు గానీ అది రిలీజ్ కాలేదు. ఇప్పుడు వీళ్లిద్దరూ రొమాంటిక్‌గా ఉన్న ఓ పోస్టర్ రిలీజ్ చేసి త్వరలో ఇతర వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పారు. '30 వెడ్స్ 21' అనే యూట్యూబ్ సిరీస్ తీసిన పృథ్వీ వానం ఈ సినిమాకు దర్శకుడు కాగా 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ తీసిన దర్శకుడు మహేశ్ బాబు.. ఈ చిత్రానికి స్టోరీ అందించాడు. శ్రీకాంత్ ఫ్యామిలీలో శ్రీకాంత్ హీరో కాగా ఇతడి భార్య ఊహ కూడా గతంలో హీరోయిన్‌గా చేసింది. ఇప్పుడు వారసుల్ని కూడా ఈ జంట.. ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు.




# సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా.. క్రేజీ టాక్ నిజమయ్యేనా..?

కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ స్ఫూర్తిగా ఓ ఎక్జయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోండగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.





PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314